నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్
ఆదివారం | 11 ఆగస్టు 2024 | www.navatelangana.com

ప్లాస్టిక్ రహిత భారతదేశ నిర్మాణమే లక్ష్యం

- తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్
- చైర్మన్ బక్కి వెంకటయ్య



నవతెలంగాణ-మిరుదొడ్డి: ప్లాస్టిక్ రహిత భారతదేశాన్ని నిర్మిద్దామని ఎస్సీ ఎస్టీ రాష్ట్ర కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు శనివారం అక్బర్ పేట భూంపల్లి మండలం భూంపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎర్త్ ఫౌండేషన్ వారు చేపట్టిన ప్లాస్టిక్ రహిత భారత్ నిర్మాణంలో ముఖ్య అతిథిగా హాజరై వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత భారత్ నిర్మాణంలో ఎర్త్ ఫౌండేషన్ వారు చేపట్టిన "విలేజ్ బ్యాగ్" ఒక గొప్ప ముందడుగు అని అన్నారు. అలాగే ఎర్త్ ఫౌండేషన్ వారు విద్యతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ఈ గొప్ప కార్యక్రమాన్ని భూంపల్లి గ్రామంలో ప్రారంభించడం ఎంతో సంతోషకరమన్నారు. ప్లాస్టిక్ నిర్మూలనలో ముందుంటుందని తెలిపారు. ప్లాస్టిక్ మన నిత్యజీవితంలో భాగమైపోయిందన్నారు. బకెట్లు, డబ్బాలు, సంచులు ఇలా ఇంట్లో ఏ మూల చూసినా కచ్చితంగా ఏదో ఒక రూపంలో ప్లాస్టిక్ కనిపిస్తూనే ఉంటుంది. అయితే ప్లాస్టిక్ వస్తువుల కన్నా ప్లాస్టిక్ సంచులు వాడకమే ప్రమాదం, పలుచగా ఉండే ఈ ప్లాస్టిక్ సంచులు అతిగా వాడి ఎక్కువ పడితే అక్కడ పడేయడం, వీటిని రిసైకిల్ చేసే అవకాశం లేకపోవడం వల్ల భవిష్యత్తులో పెను ప్రమాదమేనని, ప్లాస్టిక్‌ను నివారించాలని విన్నపించారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, సిద్దిపేట జిల్లా సెక్టర్ అధికారి భాస్కర్, మండల నోడల్ అధికారి అంజగౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, విఓ మహిపాల్,గారి అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ గౌతమి, ఎర్త్ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ ఆంజనేయులు, రాజు, నీహారిక, ప్రశాంత్, ఇమ్రాన్, విద్య

హరీష్ రావును కలిసిన గ్రామపంచాయతీ సఫాయి కార్మికులు

- 7 నెలల జీతాలు రాలేదని వినతి పత్రం అందజేత



నవతెలంగాణ -సిద్దిపేటరూరల్: ఏడు నెలల నుంచి సరైన జీతభత్యాలు రాక ఆర్థిక ఇబ్బందులతో సతమత మవుతున్నామని గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న సఫాయ్ కార్మికులు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కలసి వినతి పత్రం ఇచ్చారు. పుల్లూరు గ్రామ పర్యటనలో ఉన్న హరీశ్ రావుని సఫాయ్ సిబ్బంది కలిసి మొర పెట్టుకున్నారు. 9 నెలల్లో జీతభత్యాలు సరిగా రాక ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నాయని రెండు నెలల మాత్రమే వచ్చాయని, ఇంకా 7 నెలల జీతం రావాల్సి ఉందని హరీశ్‌రావుతో తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మాట్లా డుతూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి జీతాలు వచ్చే విధంగా చూస్తా అని చెప్పారు.

చిన్నారుల పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న నిర్మల జగ్గారెడ్డి

నవతెలంగాణ-కొండాపూర్



మండల పరిధిలోని సైదాపూర్ గ్రామానికి చెందిన డాక్టర్ కిషోర్ కూతుర్ల పుట్టినరోజుకు వేడుకకు ముఖ్యఅతిథిగా టీజీఐఐసి చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, నరసింహారెడ్డి, మండల యూత్ ప్రెసిడెంట్ సొంత గళ్ళ సునీల్, శ్రీకాంత్ రెడ్డి,మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రశాంత్ గౌడ్,టి.రాజు,,ఎం.ప్రవీణ్తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-కంగ్టి

మండల కేంద్రంలోని నందు పాటిల్, ఎన్ కెమురి గ్రామానికి చెందిన మైకోడే జ్ఞానోబారావుల నూతన గృహప్రవేశ వేడుకల్లో స్థానిక మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బీంర గ్రామానికి చెందిన డీలర్ బసవరాజ్ స్వామి అనారోగ్యంతో కొన్ని రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన సందర్భంగా వారి ఇంటికి వెళ్లి పరామ ర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్ కెమురి మాజీ సర్పంచ్ బాలాజీ, ఎన్ కెమురి మారుతిరెడ్డి, వేంకట్ రెడ్డి, రాజు పాటిల్, రఘు, రాజుసేట్ తదితరులు పాల్గొన్నారు.

వివిధ రాష్ట్రాల ప్రముఖులతో సత్యనారాయణగౌడ్ భేటీ

నవతెలంగాణ-సదాశివపేట



జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులతో భేటీ అయిన బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ విజయవంతంగా పనులను ముగించుకొని తెలంగాణ రాష్ట్రానికి చేరుకున్నారు. విజయవంతంగా ముగించుకున్న పనులలో భాగస్వాములు అయినా అఖిల భారతీయ ఆదివాసి వికాస్ పరిషత్ ప్రెసిడెంట్ రామ్ చరణ్, ప్రముఖ సీనియర్ రాజకీయ నేత తెలంగాణ హైకోర్టు న్యాయవాది సంతోష్ కుమార్ గౌడ్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా మెదక్ పార్లమెంట్ కాంటెస్టెడ్ ఎంపీ సాయి గౌడ్, మెదక్ టీఎంఆర్ పీఎస్ అధ్యక్షులు కొలుపుల రత్నయ్య, వివిధ రాష్ట్రాల ప్రముఖ రాజకీయ నేతలు పాల్గొన్నారు.

జిన్నారం శ్రీనివాస్‌కు డాక్టరేట్



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రానికి చెందిన ఏర్పుల శ్రీనివాస్‌కు విశిష్టమైన సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతస్థాయిలో చైతన్య వంతంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో కింగ్డమ్ లింకా బుక్ ఆఫ్ గోల్డ్ రికార్డ్స్ ద్వారా గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేసింది. ఈ మేరకు శనివారం ఆయన జిన్నారంలో విలేకరులతో మాట్లాడుతూ.. మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలేల స్ఫూర్తితో సామాజిక సేవాకర్ పరమైన కార్యక్రమాలను మారుమూల ప్రాంతాల్లోకి తీసుకెళ్లడమే ధ్యేయంగా కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఈ క్రమంలోనే కింగ్డమ్ ఆఫ్ టాలెంట్ రికార్డ్ బుక్ ద్వారా వరల్డ్ రికార్డ్ గౌరవ డాక్టరేట్ అవార్డు లభించిందన్నారు. గతంలో కూడా దళిత రత్న అవార్డు పురస్కారాన్ని అందుకున్నట్టు చెప్పారు. అలాగే జాతీయ అంబేద్కర్ అవార్డు, ఢిల్లీలో బెస్ట్ సిటిజన్ ఆఫ్ ఇండియా జాతీయ అవార్డు, జాతీయ ఎక్సలెంట్ అవార్డు లాంటి ఎన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డులను అందుకున్నట్టు చెప్పారు. ఈ అవార్డుల సాధనలో తన వెంట ఉన్న మిత్రులకు, శ్రేయోభిలాషులకు, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

జీపీ కార్మికులకు వేతనాలివ్వాలి

నవతెలంగాణ-జిన్నారం



నెలల తరబడిగా జీతాలకు నోచుకుని గ్రామపంచాయతీ కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలని కోరుతూ మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటయూ ఆధ్వర్యంలో శనివారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రెండు నెలలుగా అందని జీతాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి స్థానిక ఎంపీడీవో కార్యాల యంలో ఎంపీడీవో అరుణ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. గ్రామ సేవకై ప్రతిరో జు పరితపించే గ్రామపంచాయతీ కార్మికులకు వెంటనే ప్రభుత్వం జీతాలు చెల్లించాలనిడిమాండ్ చేశారు.కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు పలువురు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు



నవతెలంగాణ-పుల్కల్

మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని పుల్కల్ ఎస్ఐక్రాంతి కుమార్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిత్యం తాడ్దాన్‌పల్లి టోల్‌ప్లాజా వద్ద ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామన్నారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు సరిగ్గా లేకపోయినా.. మద్యం సేవించి డ్రైవింగ్ చేసినా, పరిమితికి మించి ఆటోల్లో ప్రయాణికులను ఎక్కించినా, వాహనాల్లో ఎలాంటి మత్తు పదార్థాలు దొరికినా వాహనదారులకు జరిమానాతో పాటు కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామన్నారు. అంతేకాకుండా పలు గ్రామాల్లో కొందరు దొంగచాటున బెల్టు షాపులను నడిపిస్తున్నారని.. బెల్టు షాపుల నిర్వహణ చట్ట విరుద్ధమన్నారు. అలాంటి వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

పేదల భూములు తీసుకుంటే పోరాటాలకు వెనుకాడబోం


నవతెలంగాణ-న్యాల్‌కల్



పేద రైతుల భూములను ఫార్మాసిటీ కంపెనీలు తీసుకుంటే పోరాటాలకు వెనకాడబోమని బీజేపీ రాష్ట్ర నాయకులు గొల్ల భాస్కర్, విజేందర్ రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీ శివాజీ రావు పాటిల్ అన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు రత్నపూర్ గ్రామంలో ప్రజలతో కలిసి బీజేపీ నాయకులు రచ్చబండ కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వడ్డీ, డప్పురు, మల్గి, గ్రామాల్లోని పంట పొలాలకు సంబంధించిన 2003 ఎకరాల భూమిని రైతులకు సమాచారం లేకుండా ఫార్మా కంపెనీలకు ఇవ్వడం దుర్మార్గ మన్నారు. ఈ నిర్ణయాన్ని కంపెనీలు వెనక్కి తీసుకోకపోతే ఉద్యమానికి సిద్ధమవుతామన్నారు. లేని యెడల కలెక్టరేట్, అసెంబ్లీలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ రచ్చబండ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఓంకార్, మల్లేష్, శ్రీనివాస్ గుప్తా, అడివిరెడ్డి, పురుషోత్తంరెడ్డి, విజయ పాటిల్, వీరిశెట్టి, రాజు, శ్రీధర్ తదితరులున్నారు.

కాంగ్రెస్‌లో.. మూడు ముక్కలాట

- మొన్న నీలం...నిన్న గూడెం
- పటాన్‌చెరులో నిత్యం గొడవలే
- ఆధిపత్యం కోసం మూడు గ్రూపుల పాకులాట
- కాటకు దామన్న...నీలంకు జగ్గన్న...గూడెంకు అధిష్టానం
- పార్టీలో ఎవరి ధీమా వారిదే



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

అధికార కాంగ్రెస్ పార్టీలో మూడు ముక్కలాట నడుస్తోంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పార్టీ పిరాయించి కాంగ్రెస్‌లో చేరాక పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీలో నిత్యం గొడవలే. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ఉన్న పాత కాంగ్రెసోళ్లు తమకు ప్రాధాన్యత దక్కట్లేదని ఆవేదన చెందుతున్నారు. పార్టీని నమ్ముకుని అష్టకష్టాలు పడిన కాట శ్రీనివాస్ గౌడ్ అనుచరులంతా ఇప్పుడు పార్టీలో వెనక్కు నెట్టబడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికలప్పుడు పార్టీలో చేరినట్లే చేసి వ్యతిరేకంగా పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి ఓటమికి కారణమైన నీలం మధు తిరిగి కాంగ్రెస్‌లో చేరి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. ఆయనతో కలిసి పోవడమే మహాకష్టమైన నేపథ్యంలో తాజాగా మహిపాల్‌రెడ్డి గ్రూపు తగువు తప్పట్లేదు.

పటాన్‌చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ అనేక ఒడిదొడుగుల్ని ఎదుర్కొంది. అసెంబ్లీ ఎన్నికల ముందు ఆ పార్టీ నాయకులు అనేక ఇబ్బందుల్ని ఎదుర్కొన్నారు. ముఖ్యంగా నియోజకవర్గ ఇంచార్జీగా ఉన్న కాట శ్రీనివాస్ గౌడ్, ఆయన సతీమణి పార్టీని నమ్ముకుని పనిచేశారు. రాహుల్ జోడో యాత్రను విజయవంతం చేయడంతో కాట కుటుంబం శక్తికి మించి శ్రమ పడింది. అప్పటి అధికార పార్టీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలుండడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పోలీస్ స్టేషన్‌లో చిన్నపాటి పని కూడా చేయించుకోలేని పరిస్థితులుండేవి. అసెంబ్లీ ఎన్నికలొచ్చే సరికి బీఆర్ఎస్ పార్టీలో బీసీ నాయకుడుగా ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన నీలం మధు కాంగ్రెస్‌లో చేరారు. ఎమ్మెల్యే టికెట్ కోసం తెగ ప్రయత్నించారు. ఢిల్లీ పెద్దల వద్ద లాబీయింగ్ నడిపి టికెట్ కన్ఫం చేసుకున్నారు. అందుకు రేవంత్‌రెడ్డితో పాటు జగ్గారెడ్డి ఎంతో మద్దతుగా నిలిచారు. ఎందుకంటే కాట శ్రీనివాస్ దామోదర రాజనర్సింహ ముఖ్య అనుచరుడుగా ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎమ్మెల్యేల మద్దతు తనవైపు ఉండేందకు జగ్గారెడ్డి మంతనాలతో రేవంత్‌రెడ్డి కాటకు చెక్ పెట్టి నీలంను రంగంలోకి తెచ్చారు. అదే సమయంలో దామోదర రాజనర్సింహ కూడా ఢిల్లీ పెద్దలతో సత్‌సంబంధాలుండడంతో పట్టుపట్టి తన అనుచరుడైన కాట శ్రీనివాస్‌కే బీఫామ్ ఇప్పించుకోగలిగారు. దీంతో నీలం మధు అదే రోజు కాంగ్రెస్ నుంచి బయటికొచ్చి బీఎస్పీలో చేరి ఎమ్మెల్యేగా పోటీ చేశారు. ఇటు కాంగ్రెస్ అటు బీఆర్ఎస్ అభ్యర్థుల్ని ఢీకొనే పద్దతిలో ఎన్నికల బరిలో తలబడ్డారు. అంతటా కాంగ్రెస్ గాలి వీచినా ఉమ్మడి మెదక్ జిల్లాలో అంతగా కనిపించలేదు. పటాన్‌చెరులో మాత్రం కాంగ్రెస్ గెలిచే అవకాశమున్నప్పటికీ కేవలం నీలం మధు బీఎస్పీగా పోటీ చేసి 40 వేల ఓట్లకు పైగా పొందడంతో కాంగ్రెస్ స్వల్ప తేడాతో బీఆర్ఎస్ చేతిలో ఓటమి పాలైంది. దీంతో కాట శ్రీనివాస్ కుటుంబం తీవ్ర మనస్థాపానికి గురైంది. ఆ గాయం మానకముందే ఎంపీ ఎన్నికలొచ్చాయి. కాంగ్రెస్‌కు అభ్యర్థి లేకపోవడంతో అదే నీలం మధును తిరిగి కాంగ్రెస్‌లో చేర్చుకుని ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దింపారు. ఆ తంతులోనూ సీఎం రేవంత్‌రెడ్డి, తూర్పు జగ్గారెడ్డి ఇద్దరే చక్రం తిప్పారు. తన ఓటమికి కారణమైన నీలం మధుతో కలిసి పనిచేయడమే కాకుండా ఆయన గెలుపు కోసం పాటు పడాలని జిల్లా ఇంచార్జీ మంత్రి కొండా సురేఖ మధ్యవర్తిత్వం చేశారు. అప్పట్లో కాట శ్రీనివాస్ సతీమణి మంత్రి సమక్షంలోనే నీలం మధును పట్టుకుని 'చెంప చెల్లుమనిపించాలనేంత కోసం ఉంది' అంటూ ఊగి పోయారు. తర్వాత సర్దుకుని నీలం, కాట చేతులు కలిపి ఎంపీ ఎన్నికల్లో తిరిగారు. అయినా నీలం మధు గెల్వలేదు. పైగా పటాన్‌చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు బీజేపీ అభ్యర్థి కంటే కూడా చాలా తక్కువ ఓట్లే వచ్చాయి. బీఆర్ఎస్ నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెల్చిన గూడెం మహిపాల్‌రెడ్డి తనపై ఉన్న మైనంగ్, అక్రమ సంపాదన కేసుల రిత్య కాంగ్రెస్‌లో చేరారు. దీంతో మూడు గ్రూపుల లొల్లి షురూ అయ్యింది.

నిత్యం గొడవలే

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల విషయంలో ప్రోటకాల్ ప్రకారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారు. తమకు వ్యతిరేకంగా రెండు దశాబ్దాల పాటు శత్రుపూరిత రాజకీయాలు చేసిన వ్యక్తి తీరా తమ పక్కన చేరి పెత్తనం చేయడం ఏమిటని కాట శ్రీనివాస్ అనుచరులు రగిలిపోతున్నారు. ఇటీవల రుణమాఫీ మొదటి దశ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని గుమ్మడిదల మండంలో ప్రారంభించారు. ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన అనుచరులు సైతం వేదికపైన ఆసీనులయ్యారు. అయితే పాత కాంగ్రెస్ మాజీ సర్పంచ్, ఎంపీటీసీలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో అక్కడ రసాబసా సాగింది. గూడెంకు వ్యతిరేకంగా నినాదాలు చేసి గొడవకు దిగడంతో అనివార్య పరిస్థితుల్లో ఎమ్మెల్యే అక్కడి నుంచి వెళ్లిపోవాల్సి వచ్చింది. ఇటీవల కూడా మరో కార్యక్రమంలోనూ అదే సీన్ రిపీట్ అయ్యింది. కాట వర్సెస్ గూడెం గ్రూపుల మధ్య నిత్యం గొడవలు సాగుతుండడంతో సర్దిచెప్పే నాథుడే లేడని కాంగ్రెస్ పార్టీ శ్రేయోభిలాషులు అభిప్రాయ పడుతున్నారు. మరో పక్క నీలం మధు ఎంపీగా ఓడిపోయాక కాస్త నిరాసకు గురయ్యారు. తన ఓటమికి గల కారణాలపై లోతైన అధ్యయనం చేసిన తర్వాత కాంగ్రెస్ పార్టీలో కీలక నాయకులుగా ఉన్న తండ్రికొడులు మైనంపల్లి హన్మంతరావు, ఎమ్మెల్యే రోహిత్‌రావు ఇద్దరే కారణమంటూ మధు పార్టీ అధిష్టానం ముందు నివేదిక పెట్టారు. సంకట పరిస్థిల్లో గూడెం వచ్చి కాంగ్రెస్ గూటిలో చేరే సరికి నీలం గ్రూపుకు కూడా ఎటు పోలుపోవడంలేదు.

పార్టీలో పట్టు కోసం ప్రాకులాట

కాంగ్రెస్ సముద్రం లాంటి పార్టీ అంటారు. కానీ..! ఎంత సముద్రమైనా కొంత స్వచ్ఛత అవసరముంటుంది. అలాగే పటాన్‌చెరు నియోజకవర్గంలో పాత కాంగ్రెస్ వర్సెస్ బీఎస్పీ, బీఆర్ఎస్ కాంగ్రెస్ నాయకుల మధ్య పార్టీలో పట్టు కోసం ప్రాకులాట సాగుతోంది. మంత్రి దామోదర రాజనర్సింహ అనుచరుడుగా కాట శ్రీనివాస్ ఉన్నారు. ఆయనకు మంత్రి సపోర్టు ఉండడమే కాకుండా ఏదైన మంచి స్థాయి కల్పించే అవకాశముందని కాట అనుచరులు బావిస్తున్నారు. ఇక నీలం మధును మొదటి నుంచి సపోర్టు చేస్తున్న జగ్గారెడ్డితో పాటు రేవంత్‌రెడ్డితో నేరుగా సంబంధాలున్నాయి. ఇక ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మంత్రి దామోదర రాజనర్సింహ, జగ్గారెడ్డితో కాకుండా నేరుగా ఢిల్లీ స్థాయిలో కాంగ్రెస్ పెద్దలతో రాజబారం నడిపి కాంగ్రెస్ వైపు వెళ్లారు. ఇలా ముగ్గురు ముగ్గురే అన్నట్లు పార్టీలో పై చేయి సాధించేందుకు గ్రూపు రాజకీయాల్ని నడుపుతున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి ఎవర్ని పార్టీ గుర్తించి టికెట్ ఇస్తుందో ఎవరికి మొండి చెయ్యి చూపుతుందో తెల్వదు. కానీ..! సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ గెలిచేదెట్ల అనే ఆందోళన శ్రేణుల్ని వెంటాడుతోంది.

ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి

- సీపీఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ పథకం పునరుద్ధరించాలి
- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జ్ఞాన మంజరి
- టీఎస్‌యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని.. సీపీఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ పథకం పునరు ద్ధరించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వై. జ్ఞాన మంజరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూటీఎఫ్) 50వ అవతరణ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి పట్టణ ంలోని టీఎస్‌యూటీఎఫ్ కార్యాలయ ప్రాంగణంలో అరుణ పతాకాన్ని శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న లక్ష్మారెడ్డి, జ్ఞానమంజరి మాట్లా డుతూ.. 1974 ఆగస్టు 10న ఆవిర్భవించిన ఐక్య ఉపాధా ్యయ ఫెడరేషన్ (యూటీఎఫ్) రెండు తెలుగు రాష్ట్రాల్లో స్వర్ణోత్సవాలు జరుపుకుంటు న్నదన్నారు. యూటీఎఫ్ ఉపాధ్యాయ ఉద్యమాన్ని శిఖరాగ్రాన నిలిపి ఐక్యఉద్యమాలు నిర్మించి, ప్రముఖ విద్యావేత్తలు చుక్కా రామయ్య, ప్రొఫెసర్ కె.నాగేశ్వర్, లక్ష్మణ్‌రావు, బాల సుబ్రమణ్యం లాంటి 9 మందిని ఉపాధ్యాయ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలుగా గెలిపించు కున్నదన్నారు. ఉపాధ్యాయులకు రీ గ్రూపింగ్ స్కేలు సాధిం చడం, అప్రెంటిస్ విధానం రద్దు, రెండేండ్ల కాలానికి రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు సాధించడం, 2008లో 13 రోజుల సమ్మె జయప్రదం చేయడం జరిగిందని గుర్తు చేశారు. 2009లో ఉపాధ్యాయులకు 32వేల పదోన్నతులు సాధిం చడం, 2005 నుంచి సీపీఎస్ విధానం రద్దు చేయాలనే డిమాండ్‌తో మూడుసార్లు ఛలో పార్లమెంట్ నిర్వహించి రాష్ట్ర వ్యాప్తంగా ఐక్య ఉద్యమాన్ని నిర్మించి సెప్టెంబర్ 1ని పెన్షన్ విగ్రహ దినంగా పాటిస్తూ నిరంతరం పోరాటం చేస్తూ వచ్చి ందన్నారు. అలాగే సామాజిక సేవా కార్యక్రమాలు కూడా చేపడుతున్నదని గుర్తు చేశారు. రాబోయేకాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశా లలను బలోపేతం చేయడానికి, విద్యా రంగానికి మరింత నిధులు పెంచి అన్ని పాఠశాలల్లో మెరు గైన సౌకర్యాలు కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వాల్సిన 5 డిఏలు వెంటనే ప్రకటించాలని, పీఆర్సి నివేది కను బహిర్గత పరిచి 30శాతం ఫిట్మెంట్‌తో పిఆర్సి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సాయిలు, కోశాధికారి పి. శ్రీనివా సరావు, జిల్లా కార్యదర్శులు బి. సాయితేజ, వి. అనురాధ, చందర్, రాథోడ్, నాయకులు శ్రీదేవి,ప్రసన్న, జ్యో తి, సాయ న్న, మునేష్, బదిరుద్దీన్, కృష్ణ, బాలకృష్ణ, జ్యోతిర్లి ంగం, మ నోహర్,సుభాష్,లక్ష్మయ్య,హు స్సేన్ తదితరులు పాల్గొన్నారు.



నారాయణఖేడ్‌రూరల్ : నారాయణఖేడ్ పట్టణంలోని యూటీఎఫ్ కార్యాలయ స్థలంలో సంఘ ఉద్యమ పతాకాన్ని నారాయణఖేడ్ మండలాధ్యక్షులు హరిసింగ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న టీఎస్‌యూటీఎఫ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు కంబపురం అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు కాశీనాథ్ జాదవ్ జిల్లా కార్యదర్శి ఏశప్ప హాజరై మాట్లా డుతూ.. ఈ సంఘం ఆవిర్భవించిన నాటి నుంచి ఉపాధ్యా యుల సంక్షేమానికి ఎంతగానో కృషి చేసిందన్నారు. రాష్ట్రం లో విద్యాయాత్ర నిర్వహించి ప్రాథమిక పాఠశాలలను క్లాసు కొక టీచర్, క్లాస్‌కొక గది ఉండేటట్టుగా అభివృద్ధి చేసి, ఇంగ్లీ ష్ మీడియం ప్రారంభించాలని డిమాండ్ చేసిందన్నారు. ఫలితంగా ప్రభుత్వం అన్ని పాఠశాలల్లో ప్రభుత్వం ఇంగ్లీష్ మీడియం ప్రారంభించిందన్నారు. కోవిడ్ సమయంలో వలస కార్మికులకు ఉపాధ్యాయుల ద్వారా సంగారెడ్డి జిల్లాలో రూ.4 లక్షల విరాళాలు సేకరించి నిత్యవసర సరుకులు పంపిణీ చేసిందన్నారు. రాబోయే కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలను బలో పేతం చేయడానికి, విద్యారంగానికి మరింత నిధులు పెంచా లన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూఎఫ్ నారాయణఖేడ్ మండలాధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హరిసింగ్, రాజు, మనూరు మండల ప్రధాన కార్యదర్శి రాములు, కంగ్టి మండల అధ్యక్షులు అంజయ్య డివిజన్ నాయకులు ఏసుదాస్, పంచాక్షరి, దేవదానం, హనుమాన్లు,విట్టల్, విష్ణు, గోవింద్,రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వయనాడు వరద బాధితుల కోసం విరాళాల సేకరణ

- జాతీయ విపత్తుగా ప్రకటించాలి
- శవ రాజకీయాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం
- సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు రాజయ్య



నవతెలంగాణ-పటాన్‌చెరు

కేరళలోని వయనాడు వరద బాధితులకు సాయంగా స్థానిక సాండ్విక్, కిర్బీ, తోషిబా, సీనర్జీ, అగర్వాల్, పార్లే, వాగ్వాల్స్, బీహెచ్ఈఎల్, టీఐడీసీ, అస్సాం కార్బన్ తదితర పరిశ్రమల్లో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య విరాళాలు సేకరించారు. అలాగే సాండ్విక్ పరిశ్రమలో వసూలు చేసిన విరాళాలను రాజయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా కే రాజయ్య మాట్లాడుతూ.. వయనాడు తుఫానును వెంటనే జాతీయ విపత్తుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేరళ పట్ల కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం వివక్ష చూపుతున్నదని.. శవ రాజకీయాలు చేస్తున్నదని తీవ్రంగా ఆరోపించారు. కేరళ మీద ఎప్పుడూ కుట్ర పన్నుతూనే ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని ఘటనలు జరిగినా, ఎంత నష్టమొచ్చినా కేరళ రాష్ట్రాన్ని ఏమాత్రం ఆదుకోవడం లేదన్నారు. ఆదుకోవడం పక్కనబెట్టి విమర్శలు చేస్తుండడం ఇంకా దుర్మార్గమన్నారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అబద్దాలు బెబుతున్నాడని ఆరోపించారు. శనివారం రోజున ప్రధానమంత్రి మోడీ పర్యటన చేసినప్పటికీ కూడా ఒక్క రూపాయి కూడా ప్రకటన చేయకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తున్నదన్నారు. గ్రామాలే తుడుచుకుపెట్టుకుపోయి 400 పైన మంది ప్రజలు చనిపోతే కూడా కేంద్ర ప్రభుత్వానికి ఉలుకూపలుకు లేదన్నారు. అంతమంది చచ్చిపోతే కూడా ఎందుకు ప్రకటన చేయలేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఆ ప్రమాదాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని, వెంటనే ఆర్థిక సహకారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. వివిధ పరిశ్రమల్లో సేకరించిన విరాళాలను కేరళ సీఎం నిధికి పంపించడం జరుగుతుంద న్నారు. విరాళాలు అందించిన కార్మికులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో వివిధ పరిశ్రమలకు చెందిన సీఐటీయూ నాయకులు పాండురంగారెడ్డి, మనోహర్, వెంకట్ రెడ్డి, వీఎస్ రాజు, తలారి శ్రీనివాస్, అనంతరావు, తిరుపతి, శ్రీనివాస్ రెడ్డి, శాంతకుమార్, హరినాథ్ ,సంతోష్ కుమార్, ఆఫీజ్ ,రోషన్, పెంటయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసులను పెట్టి సర్వే చేయించడం దుర్మార్గం

- త్రిబుల్ ఆర్‌లో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జయరాజు



నవతెలంగాణ-సదాశివపేట

కొండాపూర్ మండలం గిర్మాపూర్, సదాశివపేట మండలం పెద్దపూర్ గ్రామంలో బలవంతపు భూసేకరణ వెంటనే ఆపాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సదాశివపేటలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పోలీసులను పెట్టి త్రిబుల్ ఆర్ భూసేకరణను రెవెన్యూ అధికారులు సర్వే చేయడం దుర్మార్గమన్నారు. రైతులకు నష్టపరిహారం ఎంత ఇస్తున్నారో చెప్పకుండా.. అధికారులు ఇష్టానుసారంగా సర్వేలు చేయడం సరికాదన్నారు. రెండు పంటలు పండే భూములను బలవంతంగా గుంజుకుంటూ రైతుల నోట్లో మట్టి కొడుతున్నారని విమర్శించారు. భూసేకరణ చట్టం ప్రకారం రైతుల ఇష్టం లేకుండా సర్వే ఎలా చేస్తారని ప్రశ్నించారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం మార్కెట్ రేటుకు మూడింతలు అదనంగా నష్టపరిహారం చెల్లించాలన్నారు. భూమికి భూమి ఇవ్వాలని.. భూములు కోల్పోతున్న ప్రతీ రైతు కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగం, 600 గజాల ఇంటి స్థలం ఇవ్వాలన్నారు. రైతుల యొక్క అభిప్రాయాలను రాతపూర్వకంగా ఇచ్చినా.. అధికారులు వాటి మీద ఎలాంటి సమాధానం చెప్పకుండా దౌర్జన్యంగా సర్వే చేయడం సరైనది కాదన్నారు. తక్షణమే కలెక్టర్ చొరవ తీసుకొని నష పరిహారం ఎంత చెల్లిస్తున్నారో చెప్పాలన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వి.ప్రవీణ్ నాయకులు రమేష్ గౌడ్, ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- ఈ నెల 13న మండల కేంద్రంలో ధర్నా
- 21న జరుగు చలో హైదరాబాద్
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 13న మండల కేంద్రంలో ధర్నాలు, 21న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. శనివారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ జిల్లా సమావేశం యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బి. బాలమణి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కాముని గోపాల స్వామి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు పాఠశాలలో వంటలు చేస్తున్న వారికి ప్రభుత్వం జీతాలు సరిగా ఇవ్వడం లేదని కేవలం వెయ్యి రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే 2000తో కలిపి మొత్తం మూడు వేల రూపాయలు చేసినప్పటికీ రెగ్యులర్‌గా వేతనాలు రావడం లేదన్నారు పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని అలాగే కూరగాయలు, గుడ్లు రేట్లు పెరిగిపోయాయని, వాటికనుగుణంగా బడ్జెట్లో నిధులు పెంచి ఇవ్వాలన్నారు అలాగే కేంద్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ.10 వేలకు పెంచాలన్నారు. అందులో రాష్ట్ర వాటా 25% ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్ ప్రాంతంలో హరే రామ హరే కృష్ణ అనే స్వచ్ఛంద సంస్థకు మధ్యాహ్న భోజనాన్ని అప్పగించడం సరికాదని వెంటనే ఈ ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. లేకపోతే కార్మికులను ఏకం చేసి పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. అవసరమైతే సమ్మె కూడా చేపడతామని హెచ్చరించారు ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, యూనియన్ జిల్లా కార్యదర్శి సిహెచ్ బాలలక్ష్మి, నాయకులు ప్రమీల, సంతోష, స్వప్న, రాజేశ్వరి, శశిరేఖ, మంజుల తదితరులు పాల్గొన్నారు..

ముదిరాజులకు ఐదు ఎకరాల భూమి కేటాయించాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన ముదిరాజ్ సంఘ నాయకులు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

నియోజకవర్గ కేంద్రమైన హుస్నాబాద్‌లో ముదిరాజుల సమగ్ర కుల సంఘ భవన సముదాయానికి 5 ఎకరాల స్థలం కేటాయించాలని నియోజక వర్గ ముదిరాజు కుల సంఘ నాయకులు శనివారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిశారు. కొత్తకొండ దేవస్థానములో మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. సామాజిక వర్గమైన ముదిరాజుల అవసరాల కోసం, అభివృద్ధి కోసం ఆదరణ చూపాలని కోరారు. పోతారం గ్రామ శివారులో సర్వే నంబర్ 54 లో గల 5 ఎకరాల ప్రభుత్వ భూమిని సంఘ భవన సముదాయానికి కేటాయించాలని గత ప్రభుత్వ హాయములోనే ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ తదితర కారణాల వల్ల కేటాయింపు జరుగక పెండింగులో ఉందని చెప్పారు. ముదిరాజ్ విద్యార్థుల వసతి గృహం, చేపల మార్కెటింగ్, కల్యాణ మండపం, పెద్దమ్మ గుడితో కూడిన సమగ్ర ముదిరాజు సంఘ భవన సముదాయానికి కేటాయించాలని కోరారు. మంత్రి స్థల కేటాయింపులో చొరవ చూపాలని, సంఘ భవనానికి కావాల్సిన నిధులు కేటాయించాలని సంఘ నాయకులు విన్నవించగా మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, సిద్దిపేట జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి పని జరిగేటట్లు చూస్తానని హామీ ఇచ్చారు. నియోజక వర్గంలో ముదిరాజుల అభివృద్ధి కోసం కృషి చేస్తానని, గత మాసములో కూడా హుస్నాబాద్ పట్టణ ముదిరాజు భవన రీడింగ్ రూమ్ నిర్మాణానికి రూ50 లక్షలు మంజూరు చేయించానన్నారు. నియోజకవర్గంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘ భవనాలకు కూడా నిధులు కేటాయిస్తానన్నారు. మంత్రి హామీ పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్, పెంద్యాల ఐలయ్య, పొన్నబోయిన శ్రీనివాస్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కాశ బోయిన రవి, పొన్నం మల్లయ్య, దొంతరబోయిన శ్రీనివాస్, జనవేణి శ్రీనివాస్, బొల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ వేముల శ్రీనివాస్, గట్టు ప్రశాంత్, , పులికాసి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం

నవతెలంగాణ-పటాన్‌చెరు



నియోజకవర్గంలో నూతన ఆలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని కృషి డిఫెన్స్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అభయాంజనేయ స్వామి హనుమాన్ ఆలయంలో నిర్వహిస్తున్న విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. నియోజకవర్గ వ్యాప్తంగా 200 కు పైగా దేవాలయాలు నిర్మించడం తోపాటు, పరమత సహనం పాటిస్తూ మసీదులు, ఆశీర్ఖానాలు, చర్చిలు నిర్మించి ప్రతి ఒక్కరిలో దైవచింతను పెంపొందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కలిసిన షాద్‌నగర్ మాజీ సర్పంచ్

నవతెలంగాణ-వట్‌పల్లి



మండలంలోని వట్‌పల్లి అలియాస్ షాద్నగర్ తాజా మాజీ సర్పంచ్ రమేష్ శనివారం రోజున మంత్రి దామోదర్ రాజ నరసింహను హైదరాబా దులోని ఆయన నివాసంలో మర్యాదపూ ర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. 2014 నుంచి 2023 వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినప్పటికీ పార్టీని నమ్ము కుని... పార్టీ పటిష్టతకు కృషి చేస్తూ వచ్చానని మంత్రికి రమేష్ వివరించారు. 2018 ఎన్నికల తర్వాత మీ సహకారంతో గ్రామ సర్పంచ్‌గా కూడా ఎన్నికై పార్టీకి, కార్యకర్తలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు సాగుతున్నాను అని వివరించారు. పార్టీ కోసం అహర్నిషలు కష్టపడిన తనకు వట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా అవకాశం కల్పించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

పేదల భూములపై రియల్టర్ల కన్ను..

- ముత్తాతల నుంచి సాగు చేస్తున్న భూములను లాక్కోవడానికి కుట్ర
- రెవెన్యూ, పోలీస్ అధికారుల అండతోనే దౌర్జన్యం!
- మాకు న్యాయం చేయాలి
- బాధిత రైతులు..

భూముల ధరలు అనూహ్యంగా పెరిగిపోవడంతో రియల్టర్ల కండ్లు పేదల భూముల పై పడ్డాయి. ఇంకేం.. ఆ భూములను ఆక్రమించుకుని తమ భూముల్లో కలిపేసేం దుకు ప్రణాళికలు రచించారు. రాజకీయంగా ఉన్న పలుకుబడిని ఉపయోగించి.. పోలీసు, రెవెన్యూ అధికారులపై ఒత్తిడి తెచ్చి భూ ఆక్రమణకు వినియోగించుకుంటున్నారు. ఇలా కోట్ల రూపాయలు విలువ చేసే భూములు.. రియల్టర్‌ల అక్రమణకు సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం వెంకటాపూర్ గ్రామం వేదికైంది.



నవతెలంగాణ-జహీరాబాద్

సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో సీలింగ్ చట్టం కింద సేకరించిన 22ఎకరాల భూమిని ఆ గ్రామంలోని అట్టడుగు వర్గాలకు చెందిన రాణి అమ్మ, పార్వతమ్మ, ఈశ్వరమ్మ అంబారాణి అనే లబ్దిదారులకు 30ఏండ్ల కిందట పంపిణి చేశారు. అప్పటినుంచి ఆ రైతులు సాగు చేసుకుంటున్నారు. ఇక ఆ పక్కనే సర్వే నెంబర్ 75లో 24ఎకరాల భూమిని 20ఏళ్ళ కింద శివశివాణి గ్రూప్ వారు రైతుల వద్ద కొనుగోలు చేయడం, ఆ భూమికి ఫెన్సింగ్ సైతం అప్పుడే వేయడం జరిగింది. కాగా ఈ మధ్య ఆ భూమి చేతులు మారి జంగారెడ్డి అనే రియల్టర్ చేతికి వచ్చింది. అయితే ప్రస్తుతం భూముల విలువలు అనూహ్యంగా పెరిగిపోవడం, ఈ సీలింగ్ భూములు జాతీయ రహదారికి ఆనుకుని ఉండటం తో ఆ పక్కనే పేద రైతుల భూములపై ఈ రియల్టర్ కన్ను పడింది. అందుకోసం అధికార యంత్రాం గాన్ని సైతం ఆశ్రయించాడనే ఆరోపణలు స్థానికంగా వినబ డుతున్నాయి. తనకు ఫలానా నాయకులతో సంబంధాలు ఉన్నాయి.. రాష్ట్రస్థాయిలో చక్రం తిప్పుతున్న నాయకుడిని నియోజకవర్గ నుంచి నేను ఉన్నాను.. మీరు తప్పకుండా సహకరించాలని రెవెన్యూ పోలీస్ అధికారులపై రియల్ వ్యాపారులు ఒత్తిడి తెస్తున్నట్టు పెద్ద ఎత్తున ఆరోపణలు వినబడుతు న్నాయి. కాగా ఏండ్ల నుంచి సాగు చేస్తున్న తమ భూముల్లో.. ప్రస్తుతం సాగు చేసుకోకుండా అధికారులతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధితులు వాపోతున్నారు. మహిళా రైతులు అని కూడా చూడకుండా పోలీస్ స్టేషన్ చుట్టు తిప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

కాగా ఈ మధ్య కాలంలో జహీరాబాద్ రెవిన్యూ డివిజన్ పరిధిలో భూముల ధరలు పెరగడంతో భూ తగాదాలు పెరిగిపోయాయి. ఈ భూ తగాదాల్లో రియల్టర్ లు పోలీసులను ఆశ్రయించడంతో, వారి జోక్యం పెరిగిపోయింది. పెద్ద మొత్తంలో లబ్ది చేకూరడంతో భూ తగాదాలు సివిల్ వ్యవహారమైనా, ఎన్నిసార్లు కోర్టులు మొట్టికాయలు వేస్తున్నా పోలీసుల జోక్యం తగ్గడం లేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా స్థాయి లోని ఓ ఉన్నతాధికారి సైతం సివిల్ వ్యవహారాల్లో జోక్యం చేసుకోకూడదని సివిల్ పంచాదుల్లో జోక్యం చేసుకున్నట్లు తమ వద్దకు ఫిర్యాదులు వస్తే కఠినంగా చర్యలు తీసుకు ంటామని హెచ్చరించినప్పటికీ కిందిస్థాయిలో పోలీసు అధికారులు ఆయన మాటను సైతం తుంగలోకి తొక్కి వ్యవహరిస్తున్నారని ఆరోపణలు పెద్ద ఎత్తున ఉన్నాయి.

30ఏండ్ల క్రితమే ఆ మహిళలకు కేటాయించారు



గత 30 ఏండ్ల క్రితం సీలింగ్ యాక్ట్ ద్వారా 22 ఎకరాల భూమిని తమ గ్రామానికి చెందిన ఇద్దరు భర్తలు లేని మహిళలకు, ఒక కుటుం బానికి నాటి ప్రభుత్వం కేటాయించింది. కానీ సంబంధంలేని వ్యక్తులు వచ్చి సాగు చేసుకుంటున్న వారిని భయభ్రాంతులకు గురి చేయడం ఎంతవరకు సమంజసం.

– ప్రభాకర్‌రెడ్డి, గ్రామస్తుడు

పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవట్లేదు

రియల్టర్ ఫెన్సింగ్ తొలగించి తన భూమిని ఆక్రమించుకున్నాడని ఫిర్యాదు చేసినా.. కోహీర్ పోలీసులు పట్టించుకోకుండా రియల్ వ్యాపార వేత్తకు వత్తాసు పలుకుతున్నారు. ఓ వితంతు మహిళా తమ పొలాన్ని దున్నుకొనివ్వకుండా కోహీర్ పోలీసులు బెదిరించడం, వేళాపాల లేకుండా స్టేషన్‌కు పిలిపించడం దుర్మార్గం.

– హరి, పార్వతమ్మ కుమారుడు

ఏం చేసుకుని బతకాలి



ఏండ్ల తరబడి ఈ భూముల్లోనే సాగు చేసుకుంటున్నాం. అలాంటి భూములను ఖాళీ చేయాలంటూ పోలీస్ అధికారులు ఇబ్బంది పెడుతున్నారు. మేం చేసుకుని బతకాలి.

– పార్వతమ్మ, మహిళా రైతు

దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నాం..



రియల్టర్ చెబుతున్నట్టుగా కంచెను తొలగించి ఎవరైనా కబ్జా చేశారా అన్న విషయాన్ని గానీ.. అసలు భూమికి సంబంధించిన సర్వేను గానీ అధికారులు పరిశీలించలేదు. 30ఏండ్ల కిందట మాకు ఈ సీలింగ్ భూములు కేటాయించారు.. అందుకు సంబం ధించిన సర్టిఫికేట్లు కూడా ఉన్నాయి. రెవెన్యూ రికార్డుల్లో సైతం మా పేర్లే ఉన్నాయి. మా ముగ్గురు మహిళల్లో ఇద్దరి భర్తలు చనిపోయారని, ఒక మహిళా భర్త ఆరోగ్యం బాగాలేదు. ఇలాంటి పరిస్థితుల్లో సివిల్ విషయం అయినప్పటికీ.. తరచూ పోలీసులు తమను స్టేషన్‌కు పిలిపించడం ఎంత వరకు సమంజసం. భూములు ఖాళీ చేయాలని పోలీసులు, రియల్టర్‌లు బెదిరించడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నాం.

– నిరంజనమ్మ, మహిళా రైతు

సరిహద్దులు మాత్రమే చూపించాం

కేవలం సర్వే నెంబర్ 75లోని మొత్తం భూమి ఎంత ఉందో తాను సర్వే చేశాం. ఎవరి భూమి ఎంత ఉందో చెప్పడం నా పరిధిలోనిది కాదు.

– బిక్షపతి, సర్వేయర్

గ్రామంలో కూర్చొని చర్చించుకోవచ్చు



ముగ్గురు మహిళా రైతులకు భూములు కేటాయించి చాల ఏండ్లు అవుతోంది. భూమి అక్రమణకు గురైందని భావిస్తున్న వారు రెవెన్యూ అధికారులను ఆశ్రయించి సర్వే చేయించుకోవాలి తప్పా.. పోలీసులకు ఫిర్యాదు చేసి మహిళలను పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పడం ఎంత వరకు సమంజసం. సమస్య ఉంటే మా గ్రామంలో కూర్చొని పరిష్కరించుకోవచ్చు. కనీసం మండల రెవిన్యూ అధికారులకు, సర్వేయర్‌లకు చెప్పకుండా, ఆర్డీవో కార్యాలయంలో ఉండే సర్వేయర్‌కు తెలియజేయడం.. అయన సర్వే చేయడం, అయన కూడా రికార్డులోని పేర్లతో కాకుండా సర్వే నెంబర్‌లు వేసి నోటీసులు ఇవ్వడం పలు అనుమానాలకు తావిస్తోంది.

–రాజ శేఖర్, తాజా మాజీ సర్పంచ్ వెంకటాపూర్

ఫైలేరియా, నులి పురుగుల నివారణకు ప్రత్యేక చర్యలు

నవతెలంగాణ-పటాన్‌చెరు



ఫైలేరియా, నులి పురుగుల నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడు తున్నదని జిల్లా అడిషనల్ కలెక్టర్ బి.చంద్రశేఖర్, వైద్య ఆరోగ్యశాఖ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ అనురాధ అన్నారు. జాతీయ ఫైలేరియా మరియు నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని పురస్కరించుకొని శనివారం మండలంలోని ముత్తంగిలో గల జ్యోతిబాపూలే బీసీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌లో విద్యార్థినికి మాత్రలు వేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతీఒక్క విద్యార్థి కచ్చిత ంగా డీఎస్‌సీ మరియు అల్బెండజోల్ మాత్రలు వేసుకొని ఫైలేరియా మరియు నులి పురుగులు రాకుండా కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గాయత్రి దేవి, పీఓఎం సీహెచ్ డాక్టర్ నాగ నిర్మల, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దీప్తి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశుధ్యం లోపించకుండా చర్యలు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలో పారిశుధ్యం లోపించకుండా ఎక్కడికక్కడ కట్టుదిట్టమైన చర్యలను చేపడుతున్నట్టు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం జహీరాబాద్ మున్సిఫ్ కోర్ట్ ఆవరణలో పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించారు. పట్టణంలోని వ్యాపార వేత్తలు చెత్తాచెదారాన్ని క్యారీ బ్యాగుల్లో వేసి మురుగునీటి కాలువలో వేయకుండా.. మున్సిపల్ వాహనాలకు ఇచ్చి సహకరించాలని కోరారు.కార్యక్రమంలో శానిటరి ఇన్‌స్పెక్టర్లు సంధ్యారాణి,రాజ్‌కమార్ రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయ నిర్మాణానికి లక్ష విరాళం

నవతెలంగాణ-జహీరాబాద్

మండలంలోని అనేగుంట గ్రామ పంచాయతీ పరిధిలోగల వంటలగడ్డ తాండా హనుమాన్ ఆలయ నిర్మాణానికి బీఆర్‌ఎస్ మండలాధ్యక్షులు తట్టు నారాయణతో కలిసి ఒక లక్ష రూపా యల విరాళాన్ని తట్టు విశ్వనాథ్ యాదవ్ శనివారం అందజేశారు. ఆలయ నిర్మాణానికి తమవంతు సాయం చేయాలని గ్రామస్తులు అడగగానే.. లక్ష రూపాయలు అందజేసినట్టు తెలిపారు. అలాగే గ్రామానికి చెందిన వడ్ల శ్రీకాంత్ పదో తరగతిలో 10/10 సాధించగా.. అతడు ఇంటర్మీడియట్ చదవడానికి ఆర్థిక సాయం కూడా చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలోమోతీరాం, సురేష్, రాంశెట్టి, రాజు, మెంబర్ శెట్టి గ్రామ స్తులు గొల్ల జగన్నాథం, బర్దిపురం మహేష్ ,గంటా శ్రీనివాస్,మెటల్ కుంట అశోక్,ప్రభు టీచర్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రశేఖర్ స్వామి జన్మదిన వేడుకల్లో దేశెట్టి పాటిల్

నవతెలంగాణ-జహీరాబాద్



తన అనుచరుడు, బీజేపీ పట్టణ కోశాధికారి చంద్రశేఖర్ స్వామి జన్మదిన వేడుకల్లో జెకె కన్‌స్ట్రక్షన్ కంపెనీ చైర్మెన్ దెశెట్టి పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేయించి సంబురాలు జరిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో దేశెట్టి పాటిల్ మాట్లాడుతూ.. చంద్రశేఖర్ స్వామి తనకు అత్యంత సన్నిహితుడు అని.. అలాంటి వారిని తాను ఎల్లవేళలా అన్ని విధాలా కాపాడుకుంటానన్నారు. చంద్రశేఖర్ స్వామి మరెన్నో జన్మదినాలను విజయవంతంగా నిర్వహించుకుని ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రవికాంత్, సురేష్, శ్రీకర్ ,రామ్, అబ్దుల్లా సిద్ధికి తదితరులు పాల్గొన్నారు.

ట్యాంకర్‌ను వెనక నుంచి ఢీకొట్టిన ఆటో

నవతెలంగాణ-చౌటకూర్

మొక్కలకు నీళ్లు పడుతున్న ట్యాంకర్‌ను వెనకాల నుంచి ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్‌కు గాయాలయ్యా యి. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని బసవ వాగు వద్ద జాతీయ రహదారి(నేషనల్ హైవే 161) పై మొక్కలకు నీళ్లు పడుతున్న ట్యాంకర్‌ను.. జోగిపేట నుంచి శివంపేట గ్రామానికి వెళ్తున్న ఓ ఆటో వెనకాల నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ ఆటోలోనే ఇరుక్కుపోయాడు. మొక్కలకు నీళ్లు పడుతున్న సిబ్బంది వెంటనే హైవే సిబ్బందికి సమాచారం అందించగా.. హైవే అంబులెన్స్ సిబ్బంది వచ్చి ఆ డ్రైవర్‌ను ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

బీఆర్‌ఎస్ కార్యకర్త మృతి బాధాకరం



నవతెలంగాణ-సదాశివపేట

కంబాలపల్లి బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వంగపల్లి మల్లేష్ మాతృమూర్తి, మాజీ వార్డు సభ్యురాలు వంగపల్లి లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. ఈ విషయం తెలిసి.. వారి కుటుంబాన్ని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ శనివారం పరావర్శించారు. పార్టీకి సేవలు అందించిన వార్డు సభ్యురాలుని కోల్పోవడం బాధాకరమన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి మనోధైర్యాన్ని అందించారు. వారి వెంట గ్రామ మాజీ సర్పంచ్ శ్రీహరి, పార్టీ మండలాధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, మండల పార్టీ యువత అధ్యక్షులు నరేష్ గౌడ్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు సలావుద్దీన్, గ్రామ నాయకులు యాదవరెడ్డి, జామ్ పర్శి నర్సిములు, శివకుమార్ తదితరులు ఉన్నారు.

సమయపాలన పాటించని బస్సులు

తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు

నవతెలంగాణ-పుల్కల్

సంగారెడ్డి నుంచి సింగూరు వరకు వచ్చే బస్సులు సమయపాలన పాటించకపోవడంతో విద్యార్థులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. ఈ విషయాన్ని సంగారెడ్డి డిపో మేనేజర్‌కు పలుమార్లు విన్నవించినా.. ఇదిగో చూస్తాం, అదిగో చూస్తాం అంటున్నారే తప్పా సమస్యను మాత్రం పరిష్కరించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సింగూరు నుంచి సంగారెడ్డికి రాకపోకలు సాగిస్తున్న ప్రతీ బస్సులో ప్రయాణీకుల తాకిడి ఎక్కువగా ఉన్నదన్నారు. దాంతో మోతాదుకు మించి బస్సుల్లో ప్రయాణాలు సాగిస్తున్నారు. ఈ క్రమంలో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందో అని ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణాలు చేస్తున్నారు. కాబట్టి ప్రయాణీకులకు సరిపడా బస్సులను నడపాలని సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. లేనియెడల అందరం కలిసి సంగారె డ్డిలోని డీఎం కార్యాలయం ఎదుట పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

శివ పంచాక్షరీ జప యజ్ఞం కోసం ముస్తాబైన సిద్దేశ్వర ఆలయం

నవతెలంగాణ-కంగ్టి

మినీ కాశీగా పేరొందిన కంగ్టిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సిదేశ్వర ఆలయంలో రేపు(సోమవారం) జరిగే శివ పంచాక్షరీ జప యజ్ఞం కోసం ఆలయాన్ని ఘనంగా ముస్తాబు చేశారు. ఈ ఉత్సవాలను ఫసల్ వాది శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం మహేశ్వర శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు కార్యక్రమ నిర్వాహకులు దారం సౌమ్య సంజయ్ కుమార్ తెలిపారు. శ్రావణ మాసం రెండో సోమవారం జరిగే ఈ శివ పంచాక్షరీ జప యజ్ఞం కోసం ఆలయ ప్రాంగణంలో జప యజ్ఞశాల సిద్ధం చేశామన్నారు. వర్షాకాలం కావటంతో భక్తులకు ఇబ్బంది లేకుండా ఉండేలా ఆలయ ప్రాంగణంలో పెద్దఎత్తున పందిళ్లను సిద్ధం చేశారు. రేపు ఉదయం 10:08 గంటలకు ఉత్సవాలు ప్రారంభించి, వివిధ సంగీత రాగాలతో శివ పంచాక్షరి జపం , శివనామృతం, మహా హారతి చేయనున్నట్టు చెప్పారు. అలాగే తీర్థప్రసాద వితరణ తదుపరి అన్న ప్రసాద వితరణ ఉంటుందన్నారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదలు స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు.

శ్రావణమాసం ఉత్సవాలు

నవతెలంగాణ-కోహీర్

మండలంలోని బడంపేట రాచన స్వామి ఆలయంలో శనివారం రోజున శ్రావణ మాసం ఉత్సవాలను నిర్వహించారు. అందులో భాగంగా భాగంగా స్వామి వారికి రుద్రాభిషేకం, అమ్మ వారికి కుంకుమార్చన, బిల్వార్చన కుంకుమార్చన నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

డ్రగ్స్, గంజాయికి యువత దూరంగా ఉండాలి

- దేశ భవిష్యత్, అభివృద్ధి యువతపై ఆధారపడి ఉంది
- డీఎస్పీ వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



గంజాయి, డ్రగ్స్ రహిత సమాజంలో అందరూ భాగస్వాములు కావాలని.. ఈ చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని డీఎస్పీ వెంకట్‌రెడ్డి సూచించారు. గంజాయి, డ్రగ్స్‌కి వ్యతిరేకంగా విద్యార్థి, యువత భాగస్వామ్యం కావాలని డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో తయారు చేసిన స్టిక్కర్స్‌ను డీఎస్పీ చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. యువతను మత్తులో ముంచి చిత్తు చేసే గంజాయి, డ్రగ్స్ అక్రమ వినియోగానికి అడ్డుకట్ట వేయాలన్నారు. సకల అనర్థాలకు, అరాచకాలకు, హత్యలకు ప్రేరణగా నిలిచే గంజాయి, డ్రగ్స్ వాడకం వంటి మత్తు వ్యసనాలను దూరం చేయకుండా సమాజం బాగుపడదన్నారు. ఈ మత్తు పదార్థాలు మారుమూల గ్రామాలకు పట్టణాలకు వ్యాప్తి చెందడం అత్యంత ఆందోళన కలిగించే విషయమన్నారు. బడిపిల్లల నుంచి వర్సిటీ స్టూడెంట్స్ దాకా.. రోజు కూలీ నుంచి సాఫ్ట్వేర్ ఉద్యోగుల వరకు ముఖ్యంగా సినీ ప్రముఖులు, వ్యాపారవేత్తలు ఈ మత్తు మహమ్మారికి బానిసవుతునారన్నారు. గంజాయి కొనడానికి డబ్బుల్లేదని కన్నవారినే కడతేర్చిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయన్నారు. గంజాయి దొరకడం లేదని, గంజాయికి, డ్రగ్స్ కి బానిసలై మత్తు నుంచి బయటపడలేక ప్రాణాలు తీసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మధ్యతరగతి ప్రజానీకమే లక్ష్యంగా పోలీసుల కన్నుగప్పి అంతరపంటగా గంజాయిని సాగుచేస్తున్నారని మండిపడ్డారు. దాన్ని యువతరానికి అలవాటు చేసి, ఆ తర్వాత మత్తు పదార్థాలకు బానిసలను చేస్తున్నారన్నారు. పక్కా ప్లాన్ ప్రకారం యువకులకు, చిన్నారులకు ఈ మాదక ద్రవ్యాలను అలవాటు చేస్తున్నారన్నారు. ఈ మత్తు పదార్థాల గురించి విద్యాసంస్థల్లో అవగాహనా సదస్సులు నిర్వహించాలని సూచించారు. విద్యాసంస్థల దగ్గర ఉండే చిన్న చిన్న దుకాణదారులు సైతం డ్రగ్స్, గంజాయి అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బస్తీల్లో, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ ఐ, ఎఎస్ఐ, సీఐటీయూ ఏరియా బాధ్యులు రమేష్, డీవైఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు మైపాల్, నాని, నవీన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆదర్శ్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-రామచంద్రాపురం



బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు, భారతీనగర్ కార్పొరేటర్ భర్త ఆదర్శ్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను శనివారం ఘనంగా జరిపారు. కార్పొరేటర్ సింధు.. స్థానిక మహిళా సంఘాలు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్‌కట్ చేసి అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. భారతినగర్ డివిజన్లోని పలు కాలనీల్లో ఘనంగా సంబురాలు జరిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. భారతీనగర్ డివిజన్‌ను ఆదర్శరెడ్డి దంపతులు ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నారన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించడంతో పాటు అభివృద్ధికి మారుపేరుగా నిలుస్తున్నారన్నారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకొని.. భవిష్యత్తులో ఉన్నత పదవులు చేపట్టి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం బస్తీ దవాఖానాలో ఫైలేరియా నివారణ కార్యక్రమంలో భాగంగా కార్పొరేటర్‌సింధు..బూత్‌లెవెల్ ఆరోగ్య కేంద్రం ప్రారంభించారు.

ఫైలేరియా నివారణ మందుల పంపిణీ

నవతెలంగాణ-జిన్నారం



మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఫైలేరియా నివారణ మందులను పీహెచ్‌సీ డాక్టర్ కోమల్ తారక్ నేతృత్వంలో శనివారం పెద్ద ఎత్తున పంపిణీ చేశారు. మండల పరిధిలోని కిష్టయ్యపల్లిలో పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ కోమల్ తారక్ మాట్లాడుతూ.. వ్యక్తిగత ఆరోగ్యం, పరిశుభ్రతను పాటిస్తూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. జాతీయ ఫైలేరియా నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో భాగంగా గ్రామాల్లో పంపిణీ చేస్తున్న మందులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. ఫైలేరియా ఆల్బెండజాల్ డీఈసీ టాబ్లెట్లను తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమాల్లో జిన్నారం మాజీ ఎంపీపీ దమ్మగౌని రవీందర్ గౌడ్, గడ్డపోతారం మాజీ సర్పంచులు పులిగిల్ల ప్రకాశం చారి, ఎంపీ అశోక్, మాజీ ఎంపీటీసీలు జానా బాయ్ బాసెట్టి రాజు, నాయకులు శ్రీనివాస్, కుమార్, వడ్డే కృష్ణ, దాసరి శ్రీకాంత్ రెడ్డి, మాదారం కలాలి రాజు తదితరులు పాల్గొన్నారు.

వర్షం నీరు వెళ్లే కాలువలో రాళ్లు

నవతెలంగాణ-రామచంద్రాపురం



రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ మున్సిపాల్టీ పరిధిలోని వెలిమెల తండా సమీపంలో వర్షపు నీరు వెళ్లే కాలువలో గుర్తుతెలియని వ్యక్తులు రాళ్లు డబ్బింగ్ చేయడంతో తాండావాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పెద్ద ఎత్తున వర్షం పడటంతో వర్షపు నీరు కాలువలో సాఫీగా పోకపోవడంతో అవి ఇండ్లల్లోకి చేరుతున్నాయి. ఈ విషయంపై అధికారులు చెప్పినా పట్టించుకోవడం లేదని తాండవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. భారీ వర్షాలు పడితే తాండాలో ఉండలేని పరిస్థితి ఉన్నదని, కాలువను పునరుద్ధరించి అక్కడ పైపులు సైతం వేయించి వర్షపు నీరు సాఫీగా వెళ్లేందుకు అధికారులు చొరవ చూపాలని స్థానికులు కోరుతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని అన్నారు.

'సీఎం సహాయ నిధి' ఓ వరం..

నవతెలంగాణ-జహీరాబాద్



ఆపదలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఓ వరం లాంటిదని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. జహీరాబాద్ మండలానికి చెందిన 13 మంది లబ్ధిదా రులకు రూ.3లక్షల 4,500 విలువ గల చెక్కులను క్యాంపు కార్యాలయంలో శనివారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి అనుకున్న స్థాయిలో డబ్బులు కేటాయించకపోవడం బాధాకరమన్నారు. కాగా ఎమ్మెల్యేకు లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు తట్టు నారా యణ యాదవ్, మాజీ ఆత్మ చైర్మెన్‌లు విజయ్ కుమార్ ,పెంటా రెడ్డి, పీఏసీఎస్ మచెందర్, మండల పార్టీ జనరల్ సెక్రెటరీ మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు చిన్న పటేల్, అబ్రహం, పర్వేజ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

రెసిడెన్షియల్ స్కూళ్ల టైం టేబుల్స్ సవరించాలి



నవతెలంగాణ-జోగిపేట

రెసిడెన్షియల్ స్కూల్ టైం టేబుల్స్ సవరించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యుటీఎఫ్) రాష్ట్ర కార్యదర్శి వైజ్ఞాన మంజరి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సాయిలు అన్నారు. అందోల్ మండల ంలోని పలు రెసిడెన్షియల్ పాఠశాలలను, కేజీబీవీ పాఠశాలను శనివారం వారు సందర్శించారు. అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ.. కేజీబీవీలల్లో పనిచేస్తున్న ఉపాధ్యా యులకు బేసిక్ పే ఇవ్వాలని, మైనారిటీ రెసిడెన్షియల్స్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియన్స్, ఇతర అన్ని గురుకులాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ఉచిత వైద్యం కల్పించడానికి హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని కోరారు. అన్ని మేనేజ్మెంట్ల పాఠశాలలకి ఒకే రకమైన టైం టేబుల్‌ని ఇస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో పలు మార్పులు చేయాల్సిన అవసరం ఉన్నదన్నారు. దాంట్లో ముఖ్యంగా విద్యార్థులకు ఉదయం 8 నుంచి11:30 వరకు షార్ట్ బ్రేక్ లేకుండా 4 పీరియడ్లు నిర్వహించబడుతున్నాయన్నారు. మధ్యలో షార్ట్ బ్రేక్ ఇవ్వాలని, సాయంత్రం డిన్నర్ 6 గంటలకు కాకుండా 7:30 గంటలకు పెట్టాలన్నారు. ఆ మేరకు ఇచ్చిన టైం టేబుల్‌లో మార్పు చేయాలని, అన్ని పాఠశాలల్లో నైట్ డ్యూటీస్ సమయం 9 గంటల వరకు ఉండడంతో నైట్ డ్యూటీ చేసిన మహిళా ఉపాధ్యాయులు తిరిగి ఇంటికి ఆ రాత్రి వెళ్లడం చాలా ఇబ్బందికరంగా మారిందని.. కాబట్టి కేర్‌టేకర్స్ నియమించాలన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగులకు బకాయి పడిన 4 డీఏలు ఇవ్వాలని, పీఆర్సీ నివేదికను బహిర్గత పరచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కోశాధికారి పి.శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి వి. అనురాధ, జిల్లా కమిటీ సభ్యులు సురేష్, ఆయా పాఠశాలల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సువెన్ ఫార్మా యజమాన్యం మొండివైఖరి విడనాడాలి

- యూనియన్‌ను వెంటనే గుర్తించాలి
- తొలగించినా కార్మికులను విధులకు తీసుకోవాలి
- సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు రాజయ్య

నవతెలంగాణ-పటాన్‌చెరు



సువెన్ ఫార్మా యజమాన్యం మొండివైఖరి విడనాడాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య హెచ్చరించారు. మండలంలోని పాశమైలారం పారిశ్రామిక వాడలో గల సువెన్ ఫార్మా పరిశ్రమ వద్ద శనివారం ఆందోళన చేస్తున్న కార్మికులకు సీఐటీయూ నాయకులు వెళ్లి మద్దతు ఇచ్చారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ.. పాశమైలారంలోని సువెన్ ఫార్మా పరిశ్రమ యజమాన్యం కార్మికుల పట్ల అవలంబిస్తున్న మొండి వైఖరి వెంటనే విడనాడాలన్నారు. కార్మికులు యూనియన్‌ను పెట్టుకున్నందున దానిని గుర్తించాలని, వెంటనే చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. అలాగే తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలన్నారు. కార్మికులందరూ యూనియన్ రిజిస్ట్రేషన్ చేయించుకుంటే గుర్తించకుండా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నదని ఆరోపించారు. కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతు న్నదన్నారు. కార్మికులందరినీ వెంటనే పెర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులను ప్రొడక్షన్లో ఉపయోగిస్తున్న దన్నారు. కార్మిక చట్ట ప్రకారం ప్రొడక్షన్లో కాంటాక్ట్ కార్మికులను వినియోగించకూడదన్నారు. యాజమాన్యం మొండివైకరి విధానడకపోతే సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్మికులు గత మూడ్రోజుల నుంచి చేస్తున్న ఆందోళనకు పూర్తి మద్దతు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు శాంత కుమార్, వీఎస్ రాజు, సంతోష్, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచే మహంకాళి ఆలయ బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-గుమ్మడిదల

మండల పరిధిలోని కానుకుంట గ్రామంలో గల మహంకాళి అమ్మవారి ఆలయ బ్రహ్మోత్సవాలు నేటి నుంచే ప్రారంభం కానున్నాయి. ఆలయ ప్రధాన అర్చకులు గురుమంచి రామశర్మ, గ్రామ పెద్దల సమక్షంలో ఈ నిర్ణయం జరిగింది . ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మెన్ విప్ప విట్టల్ రెడ్డి మాట్లాడుతూ.. శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని అమ్మవారి ఆలయాలను అంగరంగ వైభవంగా అలంకరించినట్టు చెప్పారు. బండ్లు, బోనాలు, పోతరాజుల విన్యాసాలతో బ్రహ్మోత్సవాలను ఘనంగా జరుగుతాయన్నారు. వివిధ గ్రామాల ప్రజలు, భక్తులు భారీ సంఖ్యలో హాజరై మహంకాళి అమ్మవారి కృపకు పాత్రులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు నక్క మంజుల వెంకటేష్ గౌడ్, గ్రామ ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
3
మెదక్
ఆదివారం | 11 ఆగస్టు 2024 | www.navatelangana.com

ఏడుపాయల ఆలయంలో చోరీ



నవతెలంగాణ-పాపన్నపేట

ఏడుపాయల వనదుర్గామాత ఆలయంలో చోరీ జరిగిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు. శుక్రవారం అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ఆలయంలో మండపానికి ఉన్న గేటును ధ్వంసం చేసి లోపలికి ప్రవేశించారు. మండపంలో ఉన్న రెండు హుండీలను ఎత్తుకెళ్లారు. ఆలయానికి కొంత దూరంలో ఉన్న చెట్ల పొదల వద్దకి తీసుకువెళ్లి రెండు హుండీల తాళాలు పగుల గొట్టి వాటిల్లో ఉన్న రూ.3వేలు ఎత్తుకెళ్లారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. క్లూస్ టీం సభ్యులు వచ్చి ఆధారాలు సేకరించారు. ఆలయ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. నిందితుల కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

ఎల్ఓసీ అందజేసిన మైనంపల్లి హనుమంతరావు



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన అవుసుల నర సింహ చారికి రూ.2.50 లక్షల ఎల్ఓసీని అందజేశారు. ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సాకారంతో మైనంపల్లి హనుమంతరావు హైదరాబాదులోని ఎమ్మెల్యే ఇంటిలో ఎల్ఓసీ చెక్కును అందజేచారు. ఈ కార్యక్రమంలో జేల్లా లక్ష్మణ్ గౌడ్, జేల్లా వెంకట్ గౌడ్, వెంకట్ స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షుడి జన్మదిన వేడుకలు

- శాలువాతో సన్మానించిన మల్కాజ్‌గిరి ఎంపీ



నవతెలంగాణ-మనోహరాబాద్

రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపా ధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలను మండలంలోని కాళ్లాకల్‌లో నాయకులు ఘనంగా నిర్వ హించారు. జన్మదినం సందర్భంగా నాయకులు బాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్‌తో కలిసి మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజెందర్ నివాసంలో ఆయనను కలవడంతో ఆయన శాలువాతో సన్మానించి ఆశీర్వదించారు. అలాగే కాళ్లాకల్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పార్టీ నాయకులు సర్పంచ్‌లు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి కేక్‌లను కట్‌చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీజేపి నాయకులు జగన్, నాయకులు కనిగిరి రవికుమార్, టీవిరావ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌కు అండగా ఉంటాం

- భరోసా కల్పించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-చేగుంట

చేగుంట పట్టణ కేంద్రంలో మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మంచికట్ల శ్రీనివాస్ తండ్రి మంచి కట్ల సుదర్శనం ఇటీవల అనారోగ్యంతో మరణించారు. శనివారం మంచి కట్ల శ్రీనివాస్ తన తండ్రి సంతాప సభ స్వగృహం వద్ద ఏర్పాటు చేశారు. ఈ సంతాప సభకు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరై చిత్రపటానికి పూలమాల వేసి, శ్రీనివాస్‌కు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోమండ్ల నారాయణరెడ్డి, నార్సింగి మండల అధ్యక్షులు మైలారం బాబు, సీనియర్ నాయకులు రంగయ్య రాజిరెడ్డి, జెడ్పీటీసీ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రాజగోపాల్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు నిత్యం అవగాహన కల్పించాలి

- డయల్ 100 ఫోన్ రాగానే స్పందించాలి
- బాధితులకు న్యాయం చేకూర్చాలి
- మనోహరాబాద్, తూప్రాన్ స్టేషన్లను సందర్శించిన ఎస్‌పీ ఉదయ్‌కుమార్





నవతెలంగా-మనోహరాబాద్/తూప్రాన్

సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు నిత్యం అవగాహన కల్పించాలని అలాగే డయల్ 100 కు ఫోన్ రాగానే స్పందించి బాధితులకు న్యాయం చేకూర్చాలని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ తూప్రాన్, మనోహరాబాద్ పోలీస్‌స్టేషన్‌లను సందర్శించారు. అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి, పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ నివారణా చర్యలు చేపట్టాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ రికార్డులను ఒక క్రమ పద్ధతిలో అమర్చుకోవాలని సూచించారు. వర్టికల్స్ వారీగా అధికారులు, సిబ్బంది తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలన్నారు. అనంతరం అధికారులు, సిబ్బంది సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి, తూప్రాన్ సీఐ రంగకృష్ణ, మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్, తూప్రాన్ ఎస్.ఐ శివానంద్, ఎస్సై 2 యాదగిరి, ఏఎస్ఐ లక్ష్మి, పోలీస్ కానిస్టేబుల్స్, సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలు నాటిన అటవీశాఖ అధికారులు



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మండలంలోని ఇస్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెదక్ జిల్లా అటవీశాఖ అధికారి జ్యోజి మొక్కలు నాటారు. జిల్లా అటవీశాఖ అధికారులతో కలిసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్వో మోహన్, సెక్షన్ ఆఫీసర్ ఓంప్రకాష్, బీట్ ఆఫీసర్లు చిరంజీవి, మౌలిక, రామ్ కుమార్ కలిముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ యువజన దినోత్సవం వేడుకలు





నవతెలంగాణ-తూప్రాన్

ఘనంగా జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా తూప్రాన్ పట్టణంలో సిద్ధిపేట జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి మున్సిపల్ యువజన కాంగ్రెస్ జెండా ఎగర వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి అనేక మంచి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ యువకులకు ప్రోత్సాహం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ళ జ్యోతి కృష్ణ, కౌన్సిలర్లు శ్రీశైలం గౌడ్, భగవాన్ రెడ్డి, పవిత్ర గుప్తా, రఘుపతి, రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు నాగరాజుగౌడ్, అనిల్, ఉమార్, జిల్లా నాయకులు నర్సింగరావు, జింక మల్లేశం, బాణాపురం రాజు, సిద్ధి రాములు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఇస్లాంపూర్‌లో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మండలంలోని ఇస్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛతను, పచ్చదనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు మాట్లాడుతూ స్వచ్ఛతను, పచ్చదనం అనే కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని, వర్షాలు పడాలంటే మొక్కలు ఎక్కువగా నాటాలని, మొక్కలు ఎక్కువగా ఉన్న చోటనే వర్షాలు ఎక్కువగా పడతాయని, గ్రామాల్లో పరిశుభ్రత పాటించాలని, విద్యార్థుల ఇల్లాలు ఇళ్లలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. తదనంతరం పాఠశాలలోని విద్యార్థులు పిరమిడ్లను వేసి కలెక్టర్‌ను అబ్బురపరిచారు. విద్యార్థులు వేసిన పిరమిడ్ విద్యాసాలను తిలకించిన కలెక్టర్ విద్యార్థులను ,ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ జయచంద్రారెడ్డి, జడ్పీ సీఈవో, మండల ప్రత్యేక అధికారి సిహెచ్ ఎల్లయ్య, తహసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో శేషాద్రి, ఎంపీ ఓ సతీష్, ఏపీవో సంతోష్ రెడ్డి, ఇస్లాంపూర్ పంచాయతీ సెక్రెటరీ ఎస్. కల్పన, ఇస్లాంపూర్ జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు సత్యం, దాతర్ పల్లి పంచాయతీ సెక్రెటరీ కల్పన, మల్కాపూర్ పంచాయతీ కార్యదర్శి అరుణ, ఇస్లాంపూర్ తాజా మాజీ సర్పంచ్ రమేష్, అటవీ శాఖ అధికారులు డిఎఫ్ఓ జ్యోజి,ఎఫ్ ఆర్ వో మోహన్, సెక్షన్ ఆఫీసర్ ఓంప్రకాష్, చిరంజీవి, మౌనిక, రామ్ కుమార్, ఖలీముద్దీన్, తూప్రాన్ ఎస్ఐ శివానంద్, ఉపాధ్యాయ బృందం గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీల్లో పైసల్లేవు

- నిధులు మంజూరు చేయని ప్రభుత్వం
- అప్పుల పాలైన పంచాయతీ కార్యదర్శులు
- బదిలీలతో ఖర్చు చేసిన డబ్బులపై ఆందోళన

> ప్రత్యేక పాలన నుంచి పంచాయతీలో నిధుల కొరత ఉంది జిపి నుంచి ప్రభుత్వం నిర్వహించే అన్ని కార్యక్రమాలకు డబ్బులు వేచిస్తున్నాం. ఎలాంటి కార్యక్రమలకైనా కార్యదర్శులు జేబులో నుంచి పెట్టుబడి పెడుతున్నారు. బ్యాంక్‌లో చెక్కులు కూడా పాస్ కావడంలేదు. ఇలా దాదాపు మేజర్, మైనర్ గ్రామ పంచాయతీలలో లక్షకు పైగా ఖర్చు పెడుతున్నామంటూ ఓ పంచాయతీ కార్యదర్శి తన ఆవేదన వ్యక్తం చేశారు.

నవ తెలంగాణ-పెద్ద శంకరంపేట్:

గ్రామాలలో సర్పంచుల పదవీ కాలం ముగిసిపోవడంతో ప్రత్యేక అధికారులకు పరిపాలన బాధ్యతలు అప్పగించారు. ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పంచాయతీ పాలన నిర్వహిస్తున్నారు. అయితే అధికారుల పాలనకు ముందే పంచాయతీ ఖాతాలన్ని ఖాళీగా ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేయకపోవడంతో ప్రత్యేక పాలన మొక్కుబడిగా సాగుతుంది. పెద్ద శంకరంపేట మండలంలో 27 గ్రామపంచాయతీలు ఉండగా ఫిబ్రవరి 2 నుంచి ప్రత్యేక అధికారుల పాలన నడుస్తుంది. పంచాయతీలకు కనీస అవసరాలు తీర్చే బాధ్యత కార్యదర్శులపై పడింది. నిధుల కొరతతో ఒక్కో కార్యదర్శి లక్షల్లో అప్పులు చేసి ఖర్చు పెట్టారు. పంచాయతీ కార్యదర్శులు బదిలీ కావడంతో ఖర్చు పెట్టిన డబ్బులను ఎలా రాబట్టుకోవాలో తెలియక ఆందోళన చెందుతున్నారు.

మూడు ఖాతాలు ఖాళీ..

ప్రతి గ్రామపంచాయతీలో మూడు రకాల ఖాతాలు ఉన్నాయి. ఒకటి ఆస్తి పన్ను జమ చేసేందుకు ఉపయోగించే ఖాతా. గ్రామాల్లో ఆస్తి పన్ను వసూలు జరుగుతున్నా ఖర్చు నాలుగింతలు ఉండటంతో ఈ ఖాతా ఎప్పుడు ఖాళీగానే ఉంటుంది. రెండో ఖాతా ఎస్ఎఫ్‌సిలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసే నిధులు. గ్రాంట్లను జమ చేస్తారు. గత రెండేళ్ల నుంచి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం లేదు. ఈ రెండు ఖాతాలలో జమ అయ్యే నిధులను ట్రెజరీ ద్వారా గ్రామ పంచాయతీలు డ్రా చేసుకుంటాయి. మూడో ఖాతా 15వ ఆర్థిక సంఘం నిధులు జమ చేసేందుకు ఉపయోగిస్తారు. కేంద్ర ప్రభుత్వం నేరుగా ఈ ఖాతా లోకి ప్రతి రెండు నెలలకు ఒకసారి నిధులు మంజూరు చేస్తుంది. కేంద్ర నిబంధనల ప్రకారం ఈ నిధులను ఖర్చు చేయాల్సి ఉంటుంది. కానీ ఐదు నెలల నుంచి నిధులు మంజూరు కాలేదు.



అప్పులు చేసి ఖర్చు పెట్టిన కార్యదర్శులు

గ్రామపంచాయతీలో ట్రాక్టర్ కిస్తు చెల్లింపు నిర్వహణ ఖర్చులు, కార్మికల వేతనాల చెల్లింపు, తాగునీటి సరఫరా పారిశుధ్య నిర్వహణ పనులకు నిధులు లేక పంచాయతీ కార్యదర్శులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని గ్రామపంచాయతీలలో 8 నెలల నుంచి పారిశుద్ధ కార్మికులకు వేతనాలు చెల్లించలేదు గత నెలలో రెండు నెలల వేతనాలు చెల్లించారు. ఇంకా మిగతా వేతనాలు పారిశుధ్య కార్మికులకు చెల్లించాల్సి ఉంది. నిధుల సమస్యను ప్రత్యేక అధికారుల దృష్టికి తీసుకెళ్తే తమకేమీ తెలియదంటూ తప్పించుకుంటున్నారని పంచాయతీ కార్యదర్శులు వాపోతున్నారు. ఒక్కో గ్రామపంచాయతీలో కార్యదర్శులు లక్ష నుంచి మూడు లక్షల వరకు ఖర్చు చేసినట్లు తెలిసింది. ప్రస్తుతం పంచాయతీ కార్యదర్శులు ఇతర మండలాలకు బదిలీలు కావడంతో తాము ఖర్చుపెట్టిన డబ్బులను ఎలా రాబట్టు కోవాలో తెలియక ఆందోళన చెందుతున్నారు.

రిజర్వేషన్ల పితామహుడు జస్టిస్ పుంజాల శివశంకర్

- ఆయనను ఆదర్శంగా తీసుకోవాలి
- మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బట్టి జగపతి



నవతెలంగాణ-మెదక్ టౌన్

రిజర్వేషన్ల పితామహుడు మాజీ గవర్నర్, మాజీ కేంద్ర మంత్రి జస్టిస్ స్వర్గీయ పుంజాల శివశంకర్ అని మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బట్టి జగపతి కొనియాడారు. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శనివారం మెదక్ జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తాలో భారత సామాజిక న్యాయ శిఖరం, రిజర్వేషన్ల పితామహుడు పుంజాల శివశంకర్ 95వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం పోరాడే తత్వం, అన్యాయాన్ని అక్రమాలను ధిక్కరించే నైజం ఉన్న నాయకుడన్నారు. శివశంకర్ ఏవిధంగా జీవించాలో తెలిసిన మనిషి, మరణానికి కూడా ఒక అర్థవంతమైన జీవితాన్ని ఇచ్చిన మహా మనిషి శివశంకర్‌కు ఘనమైన నివాళి అర్పించామన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన 30 యేళ్ల తర్వాత తెలుగు రాష్ట్రాల్లో 1977-78లో బీసీ లకు రిజర్వేషన్ అమలు పర్చడానికి కృషి చేసిన ఘనత పుంజాల శివశంకర్‌కు దక్కుతుందన్నారు. 1970లో బీసీల హక్కుల కోసం లక్షల రూపాయలు ఖర్చు చేసి, తానే సుప్రీం కోర్టులో కేసు వాదించి ఎనిమిది నెలలు అక్కడనే ఉండి అణగారిన వారి హక్కులను కాపాడి రిజర్వేషన్లు సంపాదించిన గొప్ప వ్యక్తి అన్నారు. కేంద్రమంత్రిగా 18 సవంత్సరాలు పనిచేశారని, అందుకే తెలుగు రాష్ట్రాల బహుజనులకు రిజర్వేషన్ల పితామహుడు అయ్యారని ఆయన సేవలను కొనియాడారు. నేటి తరం యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు బట్టి ఉదయ్ కుమార్, రాష్ట్ర నాయకులు బండ నారాయణ, కోఆర్డినేటర్ వీర్ కుమార్, జిల్లా నాయకులు హర్కార్ మహిపాల్, ఆకారం యాదగిరి, పట్టణ అధ్యక్షుడు కొంగటి గట్టేష్, గందె అనిల్, తూర్పు శ్రీనివాస్, యూత్ నాయకులు సంగాయిపేట నర్సింలు, కిష్టంగారి శివ కుమార్, నల్లాల విజయ్, గందె రవి, బోనగిరి వినోద్ కుమార్, మెంగని అవినాష్, రాజు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

చేగుంట రైతులకు తక్షణమే యూరియా కొరత తీర్చాలి

- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-చేగుంట

మండలంలోని రైతులకు యూరియా కొరత ఉన్నందున తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం అందించాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. చేగుంట మండలంలోని ఐబీ గెస్ట్ హౌస్‌లో శనివారం చేగుంట, నార్సింగి మండలాల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు నేరుగా అందజేశారు. గ్రామాలు రుక్మాపూర్, చేగుంట, వడియారం, పోతన్ పల్లి, గొల్లపల్లి, నడిమి తండా, అనంతసాగర్, ఉల్లి తిమ్మాయపల్లి, తదితర గ్రామాలకు చెందిన 30 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ పాలనలో రైతులకు యూరియా కొరత ఉండేది కాదన్నారు. ఇప్పుడు వర్షాకాల పంటలు సాగు చేస్తున్న రైతులకు యూరియా కొరత ఏర్పడడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సొసైటీ సెంటర్ల ద్వారా యూరియాను రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కోమండ్ల నారాయణరెడ్డి, జిల్లా నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి, జడ్పీటీసీ శ్రీనివాస్, నార్సింగ్ మండల అధ్యక్షులు మైలారం బాబు, చేగుంట పట్టణ అధ్యక్షులు ఎర్ర యాదగిరి, మాజీ సర్పంచ్ నాయిని రాజగోపాల్, యువ నాయకులు డిష్ రాజు, శ్రీకాంత్ యాదవ్, అన్నం రవి, అలీ, సోమ సత్యనారాయణ, విశ్వేశ్వర్, జీవన్ రెడ్డి, దశరథ, జర్నల్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

సొసైటీలో అవినీతి జరిగిందని నిరుపిస్తే ఏ శిక్షకైనా సిద్ధం

- కాంగ్రెస్ నిరాధారమైన వ్యాఖ్యలను ఖండించిన చైర్మెన్ యశ్వంత్ రెడ్డి



నవతెలంగాణ-టేక్మాల్

కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన అవినీతి ఆరోపణలను టేక్మాల్ మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ యశ్వంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. టేక్మాల్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను 10 సంవత్సరాలుగా సొసైటీ చైర్మన్‌గా పని చేస్తున్నానని సొసైటీని జిల్లాలో ఆదర్శవంత సొసైటీగా తీర్చిదిద్దానని ఆయన తెలిపారు. రాజకీయంగా కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే తనపై కొందరు వ్యక్తులు అవినీతి ఆరోపణలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని, తాను అవినీతికి పాల్పడినట్టు రుజువు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ సహకారంతో రెండవ సారి తాను సొసైటీ చైర్మన్ గా నియమించబడ్డానని, నమ్మకంతో పని చేస్తూ రైతులకు సేవ చేస్తున్నాని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ మల్లయ్య, డైరెక్టర్లు కిషన్, శ్రీశైలం, బీఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప, జిల్లా యువత కార్యదర్శి నాయికోటీ భాస్కర్, మండల నాయకులు సిద్దయ్య, చింతా రవి,గోవిందా చారి,యంఏ సలీం, యాదయ్య, సాయిలు, మహేందర్, సత్యం, సలావదీన్, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి

- సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ పథకం పునరుద్ధరించాలి



నవతెలంగాణ-మెదక్ టౌన్

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటీఎఫ్) 50వ అవతరణ దినోత్సవం పూర్తి అయినా సందర్భంగా శనివారం మెదక్ పట్టణంలోని (కేవల్ కిషన్ భవన్) టీఎస్ యూటీఎఫ్ కార్యాలయ ఆవరణలో సంఘ ఉద్యమ పతాకాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి కే.పద్మారావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కె.పద్మారావు మాట్లాడుతూ 1974 ఆగస్టు 10న ఆవిర్భవించిన ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) రెండు తెలుగు రాష్ట్రాల్లో స్వర్ణోత్సవాలు నిర్వహిస్తుందన్నారు. యుటిఎఫ్ ఉపాధ్యాయ ఉద్యమాన్ని శిఖరాగ్రాన నిలిపి ఐక్య ఉద్యమాలు నిర్మించి, ప్రముఖ విద్యావేత్తలు చుక్కారామయ్య, ప్రొఫెసర్ కె.నాగేశ్వర్, లక్ష్మణ్ రావు, బాలసుబ్రమణ్యం లాంటి 9 మందిని ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎంఎల్ సి లుగా గెలిపించుకుందన్నారు. ఉపాధ్యాయులకు రీ గ్రూపింగ్ స్కేలు సాధించడం, అప్రెంటిస్ విధానం రద్దు, రెండు సంవత్సరాల కాలానికి రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు సాధించడం జరిగిందన్నారు. యూటీఎఫ్ విద్యారంగ బాగు కోసం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్నదని తెలిపారు. కోవిడ్ సమయంలో వలస కార్మికులకు ఉపాధ్యాయుల ద్వారా విరాళాలు సేకరించి నర్సాపూర్ కేంద్రంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేసిందని అన్నారు. లాక్ డౌన్ సమయంలో విద్యార్థులు చదువుకు దూరం కాకూడదని తల్లిదండ్రులను సంప్రదించి సర్వే నిర్వహించి ఆన్లైన్ క్లాసులు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి ఆన్లైన్ క్లాసులను ప్రారంభించడానికి కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి రవీందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు భీమ్లా నాయక్, శేఖర్, భూషణం, పోచయ్య కృష్ణ, కెవిఆర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలోని బురద రోడ్లకు మరమ్మత్తులు



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీ గార్డెన్ టాటా కాఫీ కాలనీ, రాఘవేంద్ర హాస్పిటల్ రోడ్డులకు పూర్తిగా బురదమయంగా మారడంతో శనివారం రోజున తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ఆధ్వర్యంలో మున్సిపాలిటీలోని బుడద రోడ్లకు మరమ్మత్తులు చేపట్టి మొరం వేయించి రోడ్లను బాగు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రవీంద్ర గుప్తా, రఘుపతి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బతుకు భారమై.. చదువుకు దూరమై



నవతెలంగాణ-తూప్రాన్

పేదరికమా ...మా బంగారు భవిష్యత్తు ఎక్కడ? సరస్వతికి దూరంగా... నేతల ప్రతిమలుగా పేదల పిల్లలు

తూప్రాన్‌లో గాంధీ అవతారంలో రాజస్థాన్‌కు చెందిన ఓ బాలుడు

ప్రభుత్వాలు మారినా... పేదల బ్రతుకులు మారునా

నేటి బాలలే రేపటి పౌరులు అన్న దేశంలో బాల్య దశలోనే చిన్న పిల్లలు చదువులకు దూరమై భిక్షాటన చేయవలసి వస్తుంది. రాజస్థాన్‌కు చెందిన ఓ కుటుంబం తూప్రాన్‌కి వలస వచ్చింది. రాజస్థాన్‌కు చెందిన పేద కుటుంబంలోని మనీష్ అనే బాలుడు గాంధీ ప్రతిమగా మారి తూప్రాన్ పట్టణంలో బిక్షాటన చేశాడు. గాంధీ వేషాధారణ వేసుకుని భిక్షాటన చేస్తున్న బాలుడిని చూసి తూప్రాన్ ప్రజలు ఆసక్తిగా తిలకిస్తూ, బాలుడిపై జాలి చూపుతూ, ఇలాంటి పేద కుటుంబాల నుంచి భిక్షాటన చేసే పిల్లలను పాఠశాలకు పంపించి మంచి విద్యను అందిస్తే చదువుకొని వారి భవిష్యత్తును నిర్మించుకుంటారని అభిప్రాయపడ్డారు. ఇలాంటి బడుగు బలహీన వర్గాల పేద పిల్లలను ప్రభుత్వాలు చేరదీసి, వారికి మంచి విద్యను అందించే కార్యక్రమాలు చేపట్టాలని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేద పిల్లల భవిష్యత్తుకై పాటుపడాలని కోరారు. హైటెక్ టెక్నాలజీ అభివృద్ధి చెందిన జనరేషన్లో కూడా చిన్న పిల్లలు చదువుకు దూరంగా ఉండి బ్రతుకును భారంగా మోస్తూ వివిధ ప్రాంతాల్లో సంచరిస్తూ అడుక్కోవలసిన పరిస్థితి నెలకొన్నది. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో సంచరిస్తూ జీవనం కొనసాగిస్తున్న పేద కుటుంబాల పిల్లలు చదువుకోవాలని ఉన్నా వారి పరిస్థితులు చదువుకు దూరంగా, భారంగా మారుతున్నాయని, వారి కుటుంబ సభ్యులు అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి పిల్లల బాగు కోరే ప్రభుత్వాలు, ఏదైనా మంచి నిర్ణయాలు తీసుకుని అమలు చేయాలని వారి కుటుంబ సభ్యులు కోరుతున్నారు

సీఎంఆర్ఎఫ్ ఒక వరంలాంటిది

- మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్



నవతెలంగాణ-మనోహరాబాద్

మెరుగైన వైద్యం కోసం కార్పోరేట్ ఆసుపత్రులలో వైద్యం చేసుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడే ప్రతి నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఒక వరంలాంటిదని మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు సుమారు రూ.3.65.500ల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడేవారు సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి మంజూరు చేసినట్టు తెలిపారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణాలో సీఎంఆర్ఎఫ్ అంటే తెలియని పరిస్థితి ఉండేదన్నారు. కానీ బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర సాధకుడు మాజీ సీఎం కేసీఆర్ ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకున్నారని తెలిపారు. అలాగే సమయానికి రైతు బంధు, రైతు బీమా లాంటి పథకాలతో రైతులను, ఆసరా పెన్షన్‌లతో నిరుపేదలను ఆదుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులతో పాటు నాయకులు పాల్గొన్నారు.

రోడ్డుకిరువైపులా ముళ్ళ పొదలు



నవతెలంగాణ-మెదక్ రూరల్

పేరూరు శివారులో సరస్వతి గుడి సమీపంలో మెదక్, భోడ్మెట్ పల్లి ప్రధాన రహదారి ముళ్ల పోదలతో నిండిపోయి ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. ముందు నుంచి వెనుక నుంచి వచ్చే వాహనాలకు, ప్రయాణికులకు కనపడకుండా ముళ్ల పోదలు ప్రమాదకరంగా మారాయి. కావున దీనిపై అధికారులు చొరవ తీసుకొని ముళ్ల పొదలను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలు
ఇద్దరి పరిస్థితి విషమం



నవతెలంగాణ-టేక్మాల్ : ఆగి ఉన్న వాటర్ ట్యాంకర్‌ను అతివేగంగా వచ్చిన ఆటో ఢీ కొట్టడంతో నలుగురికి తీవ్ర గాయాలు కాగా, మరో ఇద్దరి పరిస్థితి విషమంగా మారింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జోగిపేట వైపు నుంచి ప్యాసింజర్ ఆటో అల్లాదుర్గం వైపు అతివేగంగా వస్తు బొడుమెట్పల్లి వద్ద ఆగి ఉన్న వాటర్ ట్యాంకును బలంగా ఢీకొట్టింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన టేక్మాల్ మండల పరిధిలోని బొడుమెట్పల్లి 161 జాతీయ రహదారిపై సాయంత్రం ఏడు గంటలకు చోటు చేసుకుంది. పెద్ద శంకరంపేట మండల్ మల్కాపూర్ గ్రామానికి చెందిన దినసరి కూలి శ్రీనివాస్ జాతీయ రహదారికి ఇరువైపులా చెట్లకు నీరు పడుతుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. ఆటో వట్‌పల్లి మండలం పోతులపాడు గ్రామానికి చెందినదిగా గుర్తించారు. సంఘటన స్థలానికి హైవే పెట్రోల్ లింక్ సిబ్బంది చేరుకొని క్షతగాత్రులను జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య చికిత్సల కోసం తరలించారు.

గ్రామపంచాయతీ కార్మికులందరికీ మాస్కులు, గ్లౌజులు ఇవ్వాలి



నవతెలంగాణ-గజ్వేల్

గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులందరికీ గ్లౌజులు, మాస్కులు శానిటైజర్లు, షూలు, యూనిఫామ్ ఇవ్వాలని సీఐ టీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గజ్వేల్ కార్యాలయంలో సమావేశంలో మాట్లాడుతూ గత పది నెలలుగా గ్రామపంచాయతీల్లో సబ్బులు, నూనెలు, గ్లౌజులు, మాస్కులు, శానిటైజర్, యూనిఫామ్ ఇవ్వడం లేదని అన్నారు. ప్రజల ఆరోగ్యం పట్టించుకున్న ప్రభుత్వం ఇంటింటికి చెత్త సేకరణ చేస్తూ మోరీలు, రోడ్లను శుభ్రం చేస్తున్న కార్మికులకు భద్రత కరువైందని అన్నారు. ఒక పక్కన వర్షాలతో మోరీలు నిండిపోవడం, గడ్డి పెరగడం అనేక రూపాలలో దోమలతో ప్రమాదం పొంచి ఉందని అన్నారు. రోజురోజుకు డెంగ్యూ మలేరియా, టైఫాయిడ్ వ్యాధులు ప్రబలిస్తున్నాయని కానీ గ్రామపంచాయతీ కార్మికుల మాత్రం ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు. వెంటనే అన్ని గ్రామాల్లో మాస్కులు, బ్లౌజులు, షూలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిచో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్‌ర సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎల్ నరసింహులు, వై నర్సింలు, వై దేవయ్య, కే నర్సింలు, ఆర్ సుజాత, నరసవ్వ రామచంద్రం, యాదగిరి, పాల్గొన్నారు.

పెరిగి పోతున్న కాలుష్యాన్ని అరికట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

-సీఐ లతీఫ్



నవతెలంగాణ-తొగుట

పెరిగి పోతున్న కాలుష్యాన్ని అరికట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీఐ లతీఫ్ అన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో సీపీ ఆదేశానుసారం ఎస్ఐ రవికాంత్ రావు, ఏయస్ఐలు రాంరెడ్డి, యాదగిరిలతో కలిసి వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం సీఐ మాట్లాడుతూ రోజురోజుకు కాలుష్యం అధికంగా పెరిగిపోతుందన్నారు. ప్రాణకోటికి జీవనాధరమైన వాయు, జల కాలుష్యం పెరిగిపోవడంతో అనేక రకాల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని అన్నారు. పెరిగిపోతున్నా కాలుష్యాన్ని అరికట్టేందుకు ప్రతి ఒక్కరు విధిగా 5 మొక్కలు నాటా లని సూచించారు. నాటిన ప్రతి మొక్కను ఏపుగా పెరిగేలా సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

మున్సిపల్‌లోని బురద రోడ్లపై దృష్టి పెట్టాలి



- సీఐటీయూ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని రోడ్లపై బురద నిండిపోయిందని సీఐటీయూ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా మున్సిపాలిటీలో సీసీ రోడ్లు పూర్తి చేయలేకపోయినట్లు విమర్శించారు. ఇండ్లు లేని చోట్ల సీసీ రోడ్లు వేసిన గత ప్రభుత్వం, మున్సిపల్ పాలకవర్గం ఇప్పుడు వర్షాలకు ఆ రోడ్లు అన్నీ బురద రోడ్లుగా మారినట్లు అన్నారు. వర్షానికి రోడ్లు బురదగా మారడంతో అధికారులు, మున్సిపల్ పాలకవర్గం కేవలం మొరము కొన్ని చోట్ల పోసి చేతులు దులుపుకుంటున్నారని విమర్శించారు. చిన్న వర్షాలకు రోడ్లు బురదమయంగా మారుతున్నాయని వాటిని మున్సిపల్ అధికారులు పరిశీలించి బాగు చేయించాలన్నారు. ఇందులో భాగంగా అయ్యప్ప నగర్, లక్ష్మీ ప్రసన్న నగర్, సత్య ఫంక్షన్ హాల్ రోడ్డు, కోర్టు వీధి లాంటి వీధుల్లో రోడ్ల తవ్వి వదిలేసినట్టు పేర్కొన్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు రోడ్లన్నీ వర్షం నీరుతో నిండిపోయి రాత్రి వేళలో వెళ్లాలంటే ఇబ్బందిగా ఉందని, అందులోనూ బురద నిండిపోయిందని పేర్కొన్నారు. సీజన్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. తాత్కాలిక మరమ్మతులు చేసి సిమెంట్ రోడ్ల వెయ్యడం మరువద్దన్నారు. గత ప్రభుత్వంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధిలో నిర్లక్ష్యం గురైందని, ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. అండర్ డ్రైనేజీ మూలంగా అనేక రోడ్లు దెబ్బతిన్నాయని వాటిని చూసి కూడా గత ప్రభుత్వం తగిన నిధులు కేటాయించలేదని ఆయన విమర్శించారు. గత శాసనసభ ఎన్నికల ముందు ఓట్ల కోసం నిధులు మంజూరు చేసిందని అన్నారు. ఎన్నికలకు ఏడాది ముందు నిధులు మంజూరు చేస్తే మున్సిపాలిటీలో అండర్ డ్రైనేజ్ పూర్తయిన చోట సీసీ రోడ్లు పూర్తిచేసే అవకాశం ఉండేదని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న పాలకులు పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం శ్రద్ధ చూపి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని రోడ్లకు నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు.

కొత్త జోన్లలో చేరిన గజ్వేల్ మండలాలు

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంలో ఉన్న తొమ్మిది మండలాల్లో కొన్ని మండలాలను కొత్త జోన్లు ఏర్పాటు చేసి అందులో చేర్చారు. ఇప్పటికే హెచ్ఎండీఏలో ఉన్న గజ్వేల్ నియోజకవర్గంలోని వర్గల్, ములుగు, తూప్రాన్, మనోహరాబాద్ మండలాలు ఉన్నాయి. ఇదిలే ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం హెచ్ఎండిఏలో పలు జోన్లను ఏర్పాటు చేశారు. ఇందులో మేడ్చల్ జోన్‌ను రెండు విభజించి ఇందులో గజ్వేల్ నియోజకవర్గానికి చెందిన నాలుగు మండలాలను చేర్చారు. మొదటి మేడ్చల్ జోన్‌లో తూప్రాన్, మనోహరాబాద్ మండలాలను చేర్చారు. రెండవ జోన్‌లో వర్గల్, ములుగు మండలాలను చేర్చారు. అయితే అభివృద్ధి విషయంలో ఇబ్బందిగా ఉందని ప్రభుత్వం సాకులు చెబుతూ విభజన చేసింది. గతంలోనే ప్రతిపాదన ఉన్నప్పటికీ గత ప్రభుత్వం అమలు చేయలేకపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో జోన్ల ఏర్పాటులో ప్రకటించింది. గజ్వేల్ నియోజకవర్గంలోని 4 మండలాలు మేడ్చల్ జోన్లలో కలపడం వల్ల భూములు ఇతర విషయాల్లో అక్కడ ప్రాంతంలోనే లింకులు ఉండే అవకాశం ఉంది. కొందరికి లాభం ఉన్న మరికొందరికి నష్టం ఉందని స్థానికులు చర్చించుకోవడం కనిపించింది.

స్వచ్ఛదనం పచ్చదనంపై కుటుంబ సభ్యులు దృష్టి పెట్టండి

-సెయింట్ మేరీస్ హై స్కూల్ కరస్పాండెంట్ గోపు ఇన్నా రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో కుటుంబ సభ్యులు దృష్టి పెట్టి పాలుపంచుకోవాలని ప్రజ్ఞాపూర్ సెంట్ మేరీస్ హై స్కూల్ కరస్పాండెంట్ గోపు ఇన్నారెడ్డి అన్నారు. శనివారం ఆయన నవతెలంగాణ తో మాట్లాడారు శని, ఆదివారాల్లో పాఠశాలలకు సెలవు ఉంటుందన్నారు. ఈ సమయంలో విద్యార్థులతో తల్లిదండ్రులు ఇంటి ఆవరణాలు పై శుభ్రత పై దృష్టి పెట్టాలన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనంలో పరిస రాల పరిశుభ్రత మన ఆరోగ్య భద్రత అన్నారు. ఈ రెండు రోజులలో కొంత సమ యము ఉదయము 10 గంటల నుంచి 12 గంటల వరకు మీ పిల్లలతో కలసి వంట గదిని, బెడ్ రూమ్స్, హాలు, స్టడీ రూమ్, పిల్లల బ్యాగులు, షూలు అన్నింటినీ శుభ్రం చేసుకోవాలన్నారు. వీలైతే మీ ఇంటి పరిసరాలలో మొక్కలు నాటలని, నాటిన మొక్కల సంరక్షణను మీ పిల్లలకు అప్పచెప్పలన్నారు. స్వచ్ఛ దనం-పచ్చదనం మీరు మీ పిల్లలు భాగస్వామ్యులు కావాలన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం రాంపూర్ గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో భాదపడుతూ మృతి చెందిన వారి కుటుంబాలను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు శనివారం పరామర్శించారు. బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ఎండి. గఫూర్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని, అదేవిదంగా ఇదే గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవర ఎల్లయ్య తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎడ్ల సోమిరెడ్డి, సొసైటీ చైర్మెన్ కోల రమేశ్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలను పరామర్శించిన హరీశ్ రావు



నవ తెలంగాణ - సిద్దిపేట

పట్టణం లోని మాజీ సంతోషి మాత దేవాలయం చైర్మెన్, ప్రముఖ వ్యాపార వేత్త, పార్టీ సీనియర్ నాయకులు మాంకాల నవీన్ తండ్రి ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా, వారి కుటుంబాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు పరామర్శించారు. అదేవిధంగా పార్టీ సీనియర్ నాయకులు నందు భార్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఇటీవల ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మున్సిపల్ ఉద్యోగి సామల ఐలయ్యను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజనర్సు, గుండు భూపేష్, బ్రహ్మం, వేణుగోపాల్ రెడ్డి, సంపత్ రెడ్డి, మణిదీపు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంచాయితీ కార్యదర్శి బాలయ్యకు మెమో జారీ



నవతెలంగాణ-చేర్యాల


చేర్యాల మండల పరిధిలోని మేజర్ గ్రామ పంచాయతీ అయిన ఆకునూరులో ఎలాంటి అనుమతులు లేకుండా ఇండ్లను నిర్మిస్తున్నా ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి పులి బాలయ్య పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామానికి చెందిన స్వర్గం యాదగిరి నిర్మిస్తున్న మూడు అంతస్తుల భవనానికి ఎలాంటి అనుమతి లేదని, ఆ భవన నిర్మాణం వల్ల పక్కన ఉన్న తన ఇల్లు ధ్వంసం అవుతుందని ఆ ఇంటి యజమాని బైరు శ్రీహరి పంచాయతీ కార్యదర్శికి పలు సార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఇంచార్జి ఎంపిడివో, మండల పంచాయతీ అధికారి మహబూబ్ అలీకి ఫిర్యాదు చేశారు. పిర్యాదు పై విచారణ చేపట్టి చట్టరీత్యా చర్యలు తీసుకొని, వారం రోజుల్లో పూర్తి వివరణ ఇవ్వాలని కోరుతూ కార్యదర్శి కి మండల పంచాయతీ అధికారి మెమో జారీ చేశారు.

అక్రమ ఇసుక నిల్వ సీజ్

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని గాగిల్లపూర్ గ్రామ శివారులో అక్రమంగా ఇసుక నిల్వపై దాడి చేసి సీజ్ చేసినట్టు టాస్క్ ఫోర్స్ అధికారులు శనివారం తెలిపారు. అక్రమ ఇసుక రవాణ సాగిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించామని పోలీసులు తెలిపారు.

పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటిన ఎస్ఐ



నవతెలంగాణ -ములుగు

సిద్దిపేట జిల్లా ములుగు పోలీస్ స్టేషన్లో, శనివారం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ, పోలీసు సిబ్బంది మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్ఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ మొక్కలతోనే మానవునికి జీవనాధారం, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒకరి బాధ్యత అని, నాటిన ప్రతి మొక్కను బాధ్యతగా పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు

పరిస్థితి విషమించి వృద్దుడి మృతి

-పురుగుల మందు తాగి అత్మహత్యయత్నం



నవతెలంగాణ-బెజ్జంకి

పురుగుల మందు తాగి వృద్దుడు అత్మహత్యకు పాల్పడగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కల్లేపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం బోలిమల్ల నాంపల్లి(65) మతిస్థిమితం కోల్పోయి జీవనం సాగిస్తున్నాడు. గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం ఇంట్లో ఎవరులేని సమయంలో పురుగుల మందు తాగి అత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు మేరుగైన చికిత్స కోసం కరీంనగర్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరస్థితి విషమింటంతో చికిత్స పొందుతూ వృద్దుడు మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, కూతురు సంతానం. మృతుని భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఎస్ఐ క్రిష్ణారెడ్డి తెలిపారు.

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- యువత గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు
- గజ్వేల్ సీఐ బి.సైదా





నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని గజ్వేల్ సీఐ బి. సైదా అన్నారు. శుక్రవారం గజ్వేల్ మండలం అహ్మదీ పూర్ గ్రామంలో సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులకు, యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మేము బ్యాంకు అధికారులమని రుణమాఫీ వస్తుందని, కరెంట్ బిల్లు కట్టాలని, తదితర లింకులు పంపించి మోసం చేస్తారని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఫోక్సో చట్టాలు, బాల్య వివాహాల పై పరిణామాల గురించి అవగాహన కల్పించారు. ఇవిటీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని పరిణామాల గురించి తెలిపారు. సైబర్ సెక్యూరిటీ, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుంచి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి చర్చించారు. సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల అందరికీ అర్థమయ్యే విధంగా వివరించారు. విద్యార్థుల గోల్, అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలని అంశాలు, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, తదితర అంశాల గురించి, చట్టాల గురించి మహిళలకు వివరించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పిల్లలు ఎక్కడికి వెళుతున్నారు, ఏం చేస్తున్నారు, ఎవరెవరితో తిరుగుతున్నారు, వారి ప్రవర్తనలో ఏమైనా మార్పులు ఉన్నాయా, ఇంటికి ఏమైనా ఆన్లైన్ ద్వారా పార్సల్స్ వస్తున్నాయా ప్రతి ఒక్కటి గమనిస్తూ ఉండాలని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లల ప్రవర్తనలో ఏవైనా మార్పులు ఉన్నా, ఎలాంటి అనుమానం వచ్చిన వెంటనే పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని తెలిపారు. యువతి, యువకులను గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాల బారిన పడకుండా కాపాడుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అలాంటి వారిని పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. మూఢనమ్మకాల పై,మద్యం తాగడం వల్ల కలిగే నష్టాలు, కుటుంబ కలహాలు గురించి, పేకాట ఆడుట వలన కుటుంబలో జరుగుతున్న పరిణామాలను వివరించారు. వరకట్నం వలన జరుగుతున్న సంఘటనలు గురించి, ఈ మధ్య జరుగుతున్న ఆత్మహత్యలు గురించి, వృద్ధులైన తల్లిదండ్రులను మంచి చూసుకోవాలన్నారు. అనంతరం గ్రామ నాయకులు గజ్వేల్ సీఐ సైదా మొదటిసారిగా గ్రామానికి విచ్చేసి మంచి విషయాలను చేప్పి నందుకు శాలువతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యూటీఎఫ్ స్వర్ణోత్సవం

- అన్ని ప్రాథమిక పాఠశాలలకు ప్రధానోపాధ్యాయుల పోస్టులను మంజూరు చేయాలి



నవతెలంగాణ-సిద్దిపేట

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) 50 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం పట్టణంలోని టీఎస్ యూటీఎఫ్ కార్యాలయంలో సర్వోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి యూటీఎఫ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కార్యదర్శి దేవులపల్లి గిరిబాబు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1974 ఆగస్టు 10న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అన్ని మేనేజ్మెంట్లను, అన్ని క్యాడర్లను, అన్ని ప్రాంతాలను కలుపుకొని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్రవ్యాప్త సంఘంగా ఆవిర్భవించిందని తెలిపారు. యూటీఎఫ్ వ్యవస్థాపకులు చెన్నుపాటి లక్ష్మయ్య సారథ్యంలో ఉమ్మడి రాష్ట్రంలో ఉపాధ్యాయులందరినీ ఏకం చేసి రీ గ్రూపుడ్ స్కేల్ సాధించారని గుర్తు చేశారు. ఉపాధ్యాయుల బదిలీలు అంటేనే భయపడే స్థితిని పొడగొట్టి 1998వ ఏడాదిలో కౌన్సెలింగ్ ద్వారా ఉపాధ్యాయుల బదిలీల పద్ధతికి యుటిఎఫ్ ఎనలేని కృషి చేసిందని అన్నారు. అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేయడంలో యూటీఎఫ్ కీలకపాత్ర వహించిందని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఏడుగురు పీడీఎఫ్ ఎమ్మెల్సీలతో అతిపెద్ద సంఘముగా ఆవిర్భవించిందని అన్నారు. 9 పీఆర్సీల సాధనలో యూటీఎఫ్ కీలకపాత్ర వహించి, బతకలేని బడిపంతులు నుంచి బతకగలిగే బడి పంతులు అనే విధంగా చేసిందని అన్నారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన నేపథ్యంలో యూటీఎఫ్ రెండు రాష్ట్ర కమిటీలుగా విడిపోయి ఉపాధ్యాయుల సంక్షేమం కొరకు, విద్యాభివృద్ధి కొరకు నిరంతరం పనిచేస్తుందని అన్నారు. 2014లో 18 రోజులపాటు తెలంగాణ రాష్ట్రంలో టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉత్తర, దక్షిణ తెలంగాణలో విద్యా యాత్రను చేపట్టి సెప్టెంబర్ 24న రవీంద్రభారతిలో టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసదస్సును నిర్వహించి, నాటి విద్యాశాఖ మంత్రికి విద్యా డాక్యుమెంటును (విధాన పత్రాన్ని) అందజేశారని, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు నిలబడాలంటే అన్ని ప్రభుత్వ పాఠశాలలో తెలుగు మాధ్యమంతో పాటు ఆంగ్లమాధ్యమాన్ని ప్రారంభించాలని, పాఠశాలలో ఉన్న అన్ని ఖాళీలను నింపాలని, ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడితో పాటు తరగతికొక ఉపాధ్యాయుడు ఉండాలని సూచించారని అన్నారు. తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలను సెమీ రెసిడెన్షియల్ పద్ధతులు నిర్వహించాలని డాక్యుమెంట్ లొ తెలియజేశారని గుర్తు చేశారు. 2004 సెప్టెంబర్ తర్వాత నియామకమైన ఉపాధ్యాయులు నూతన పెన్షన్ విధానంలోకి రావడం వలన అనేక ఇబ్బందులకు గురవుతున్న విషయం మనందరికీ తెలిసిందన్నారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని టిఎస్ యూటీఎఫ్ అనేక పోరాటాలు చేశారని, భవిష్యత్తులో కూడా రద్దయ్య వరకు పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. గత ప్రభుత్వం ఐదు వేల పైచిలుకు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పోస్టులను మంజూరు చేసి నేటి వరకు ప్రమోషన్లు ఇవ్వకపోవడంతో అనేక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. నూతన ప్రభుత్వం పీఎస్ హెడ్మాస్టర్ పోస్టులన్నింటినీ ప్రమోషన్ల ద్వారా నింపాలని డిమాండ్ చేశారు. వజ్రోత్సవాల సందర్భంగా ఇటీవల స్కూల్ అసిస్టెంట్ గా ప్రమోషన్ పొందిన జిల్లా కమిటీ సభ్యులు ఏ. రాములు, బి. రాజలింగం ను జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ సిద్దిపేట జిల్లా పూర్వ అధ్యక్షులు పి.నగేష్, జిల్లా కోశాధికారి ఎం కృష్ణ, జిల్లా కార్యదర్శి దేవులపల్లి గిరిబాబు, ఆడిట్ కమిటీ కన్వీనర్ టి.శివలింగం, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గ్యార ప్రవీణ్ కుమార్, జిల్లా ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కో కన్వీనర్ ఎం.శివుడు, వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ పత్రిక జిల్లా కన్వీనర్ బి. రాకేష్, జిల్లా కమిటీ సభ్యులు ఎ .రాములు, బి రాజయ్య, జె రమేష్, ఎన్.యాదయ్యఎండి. ఇస్మాయిల్, ఆర్. రవీందర్,జి రామచంద్రం, బి. రాజలింగం ఈ. రాజు తదితరులు పాల్గొన్నారు.

పిచ్చికుక్క దాడిలో గాయపడిన ముగ్గురు పిల్లలు, నాలుగు గేదెలు







నవతెలంగాణ-రాయపోల్

శనివారం దౌల్తాబాద్ మండలం గోవిందాపూర్ గ్రామంలో ముగ్గురు చిన్నారులు, నాలుగు గేదెలపై పిచ్చికుక్క దాడి చేసింది. ఈ దాడిలో చిన్నారులకు, గేదెలకు తీవ్ర గాయాలయ్యాయి. పిచ్చికుక్కల దాడులకు అదుపు లేకుండా పోతున్నాయి. వీధి కుక్కల దాడులు రోజురోజుకు ఎక్కువ అవుతున్నాయి. మనుషులు, పశువులు అని తేడా లేకుండా దాడులు చేస్తూ ప్రాణాలను బలి తీసుకుంటున్నాయి. ఇటీవల చిన్నపిల్లలపై దాడులు చేస్తూ ప్రాణాలను బలి తీసుకున్న వరుస సంఘటనలు కళ్ళముందే కనిపిస్తున్నాయి. అయినప్పటికీ ప్రభుత్వాలు మేల్కొనకపోవడం విడ్డూరం. గోవిందపూర్ గ్రామానికి చెందిన ఈ ఘటనలో ఈదారపు ప్రావీణ్య (8), మేకల జై (8), పిట్ల మనుశ్రీ (3)తో పాటు పెనుకుల నర్సింలు, మంగలి రాజు, నందగారి రాజేశ్వరి, మంగలి బిక్షపతికి చెందిన నాలుగు గేదెలను పిచ్చికుక్క కాటు వేసి తీవ్రంగా గాయపరిచింది. ముగ్గురు చిన్నారులను తల్లిదండ్రులు హుటాహుటిన చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. గేదెలకు పశువైద్యాధికారుల చేత చికిత్స చేయించారు. గ్రామాలలో కుక్కల బెడద తీవ్రంగా ఉంటుందని చిన్నపిలలు కనిపిస్తే స్వైర విహారం చేస్తూ దాడులు చేస్తున్నాయి. కుక్కలు గుంపులు గుంపులుగా ఇండ్లలో తిరుగుతూ భయబ్రాంతులకు గురిచేస్తున్నాయి. గతంలో గ్రామాలలో కుక్కల బెడద ఎక్కువగా ఉంటే వాటిని చిన్నారుల పై కానీ, పశువులపై కానీ దాడి చేయకుండా నియంత్రణ చర్యలు చేపట్టేవారు. కానీ ప్రస్తుత కాలంలో వీధి కుక్కల దాడులు విచ్చలవిడిగా జరుగుతున్నాయని గ్రామాలలో చికెన్ సెంటర్ దుకాణాలు, కోళ్ల ఫామ్‌లు అధికమవడం కుక్కలు కోళ్లను, కోళ్ల మాంసం వ్యర్థ పదార్థాలను ఆహారంగా తీసుకోవడానికి అలవాటు పడి చిన్నపిల్లల పై పశువులపై దాడులు చేస్తున్నాయి. ఇకనైనా వీధి కుక్కల దాడులు అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ విగ్రహావిష్కరణ



నవతెలంగాణ-నంగునూరు

ఈనెల 25న ఉదయం 11 గంటలకు సిద్దిపేటలో కొరవి కృష్ణ స్వామి ముదిరాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ముదిరాజు సోదరులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కొరివి కృష్ణస్వామి ముదిరాజు సేవా సమితి జిల్లా ఇంచార్జి కొంతం శ్రావణ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పడిగే ప్రశాంత్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. శనివారం నంగునూరు మండల కేంద్రంలోని ముదిరాజు సంఘం భవనంలో కొరివి కృష్ణ స్వామి విగ్రహ ఆవిష్కరణ సంబంధించిన కరపత్రాన్ని స్థానిక ముదిరాజులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన నాయకుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ముదిరాజు జాతిపిత, హైదరాబాద్ తొలి మేయర్, కుల సంఘాల ఆధ్యుడు కొరవి కృష్ణ స్వామి అని కొనియాడారు. నంగునూరు మండలం నుంచి పెద్ద ఎత్తున ముదిరాజు సోదరులు తరలివచ్చి విగ్రహావిష్కరణ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యామ ధర్మ ముదిరాజ్, మిద్దె రవి, రావుల రాజు, పడిగే ప్రశాంత్ ముదిరాజ్, జిల్లెల్ల సుధాకర్ ముదిరాజ్, కొంతం శ్రావణ్ ముదిరాజ్, బైరి సాయి ముదిరాజ్, బోనాల శ్రీనివాస్ ముదిరాజ్, నవీన్ కుమార్, ముదిరాజు సంఘం నాయకులు, కులస్తులు తదితరులు పాల్గొన్నారు

గ్రంథాలయానికి పోటీ పరీక్షల పుస్తకాలు అందజేత

- డాక్టర్ బీఎన్ రావు



నవతెలంగాణ-సిద్దిపేట

శనివారం పట్టణంలోని జిల్లా గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ విద్యార్థులకు ఉపయోగపడడం కోసం డాక్టర్ బీఎన్.రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తకాలను అందిస్తున్నట్లు ఫౌండేషన్ స్థాపకులు డాక్టర్ బీఎన్.రావు తెలిపారు. ఫౌండేషన్ కరీంనగర్ సంస్థ తరపున మూడు సెట్లు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కొక్క సెట్‌లో నలభై తొమ్మిది పుస్తకాల వరకు ఉన్నాయని తెలిపారు. తమ ఫౌండేషన్ ద్వారా గతంలో వైద్య సేవలు మాత్రమే అందించే వారమని, కోవిడ్ సమయంలో అనేక రకాల వైద్య సేవలు అందించామని తెలిపారు. విద్యార్థులకు కూడా సేవ చేయాలని పుస్తకాలను అందించానని అన్నారు. ఉచిత వైద్య సేవలు చేయడమే కాకుండా గ్రంథాలయానికి పోటీ పరీక్షల పుస్తకాలను అందజేయడం పట్ల సంచాలకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఏవిఎస్ రాజు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుగుణ సతీష్, స్థానిక బార్ కౌన్సిల్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ సిబ్బంది సాయి, ముజఫర్, మల్లయ్య, హరిప్రసాద్, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రుణమాఫీపై ప్రతిపక్షాల విమర్శలు మానుకోవాలి

- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సారిక శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

రుణమాఫీపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు మానుకోవాని, విమర్శలను రైతులు సహించే ప్రసక్తి లేదని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊడెం సారిక శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సారిక శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే రైతుకు భరోసా అని రైతుల సంక్షేమం కోసం ఉచిత విద్యుత్తు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేవలం విమర్శలకే పరిమితమైనట్లు విమర్శించారు. గతంలో కేసీఆర్ చేసిన నిర్లక్ష్యం మూలంగా రైతులకు నష్టం జరిగిందని తెలిపారు. రూ.లక్ష రుణమాఫీ చేయని గత ప్రభుత్వంలో ఉన్న పాలకులు ఇప్పుడు రేవంత్ రెడ్డి పై విమర్శ చేయడం సిగ్గుచేటు అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలుకాని విధంగా రైతు రుణమాఫీ పథకం చారిత్రాత్మకంగా నిలుస్తుందని, ఈ పథకం అమలు జరుగుతుంటే ప్రతిపక్ష పార్టీలు ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నాయని పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర పథకాలు అమలవుతున్నాయన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు గూడు కల్పించడానికి ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా రూ. ఐదు లక్షల ఆర్థిక సాయం అందిస్తారన్నారు. ప్రతిపక్షాలు విమర్శలు మానుకొని అభివృద్ధికి సహకరించాలని కోరారు.

రాష్ట్ర సైక్లింగ్ సంఘం సంయుక్త కార్యదర్శికి ఘన సన్మానం



నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి బండారుపల్లి శ్రీనివాస్ వ్యాయామ విద్య ఉపాధ్యాయులుగా సుదీర్ఘకాలం పాటు సేవలందించి ఇటీవల పదవి విరమణ పొందిన సందర్భంగా రాష్ట్ర సైక్లింగ్ సంఘం సన్మానించింది. హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో శనివారం జరిగిన మేనేజింగ్ కమిటీ సమావేశంలో శ్రీనివాసులును సన్మానించింది. ఈ సందర్భంగా రాష్ట్ర సైక్లింగ్ సంఘం అధ్యక్షులు మల్లారెడ్డి మాట్లాడుతూ సుదీర్ఘకాలం పనిచేసి ఎంతోమందిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన ఘనత శ్రీనివాసులకే దక్కిందని, వారు విద్యార్థులతో పాటుగా సైక్లింగ్ అసోసియేషన్‌కు ఎనలేని సేవలందిస్తూ, ఎన్నో పోటీలు నిర్వహణకు కృషిచేసిన వారి భావి జీవితం సుఖా సంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భూలోకం విజయ కాంతారావు, ఆర్థిక కార్యదర్శి జంగపల్లి వెంకట నరసయ్య, స్పోర్ట్స్ అథారిటీ తెలంగాణ డిప్యూటీ డైరెక్టర్ చంద్రారెడ్డి, సీనియర్ రైల్వే కోచ్లు, స్పోర్ట్స్ ఆఫీసర్లు, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, అసోసియేషన్ బాధ్యతలు తదితరులు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ విజయవంతం చేయాలి



నవతెలంగాణ-నంగునూరు

ఈ నెల 18న సర్దార్ సర్వాయి పాపన్న జయంతి పురస్కరించుకొని, సిద్దిపేటలో చేపట్టే బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని గౌడ సంఘం ప్రతినిధులు తెలిపారు. శనివారం నంగునూరు మండల కేంద్రంలోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్‌లో గౌడ సంఘం ఆధ్వర్యంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. నంగునూరు మండలం నుంచి పెద్ద ఎత్తున తరలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్ల పోచమ్మ ఆలయ కమిటీ చైర్మెన్ కోల మహేందర్ గౌడ్, నంగునూరు సొసైటి చైర్మెన్ కోల రమేష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు ఆనగోని పర్శరాములు గౌడ్, నంగునూరు మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గోనెపల్లి శివ ప్రసాద్ గౌడ్, అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, కులస్తులు, పాల్గొన్నారు.

నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం | 11 ఆగస్టు 2024 | www.navatelangana.com

పత్రికా రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న 'నవతెలంగాణ'

- ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

పత్రిక రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నవతెలంగాణ దినపత్రిక తొమ్మిది ఏళ్లుగా ప్రజల జీవన ప్రమాణాలను పరిశీలించి మంచి కథనాలు అందిస్తుంది. నవతెలంగాణ దినపత్రిక బడుగు బలహీన అట్టడుగు వర్గాల గొంతుకగా గత కొన్నేళ్లుగా అనేక ప్రజా సమస్యలను తెలుగులో అందిస్తుంది. రానున్న కాలంలో పత్రిక మరింత అభివృద్ధి చెంది ప్రజల పక్షాన నిలవాలని అభిప్రాయపడ్డారు. నవతెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన పత్రిక యజమాన్యానికి, పాఠకులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. నిబద్ధతతో పత్రిక ప్రజల పక్షాన నిలబడింది. గతంలో పాఠకుల, ప్రజల మన్నలు అందుకున్న ప్రజాశక్తి స్థాయిలో నవతెలంగాణ పత్రికగా ముందుకు వెళుతుంది. రానున్న కాలంలో మరిన్ని శిఖరాలను అధిరోహించాలి. కొన్ని విలువలకు కట్టుబడి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలికి తీసి ప్రభుత్వం దిష్టికి తీసుకపోయి పరిష్కారంకు బాటలు వేస్తుంది. నవతెలంగాణ దినపత్రిక మరింత విస్తరించి అభివృద్ధి చెందాలని ఆశిస్తున్నాను.

మీడియా రంగంలో విలువలతో కూడిన దినపత్రిక 'నవతెలంగాణ'

- ఎఫ్డీసీ మాజీ చైర్మన్ ప్రతాపరెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

మీడియా రంగంలో విలువలతో కూడిన దినపత్రిక నవ తెలంగాణ. ప్రజాస్వామ్యంలో నాలుగు స్తంభాల్లో ఒక స్తంభమైన మీడియా రంగంలో విలువలు కాపాడుతుందంటే నవతెలంగాణ దినపత్రిక. నిత్యం ప్రజల మధ్యన ఉంటూ ప్రయాస సమస్యలే శ్వాసగా ముందుకు సాగుతుంది. గతంలో ప్రజాశక్తిగా ప్రజల మధ్యన వార్తా కథనాలు అందించి శక్తివంతమైన మానవీయ కోణాల కథనాలను అందించిన ఘనత అప్పటి ప్రజాశక్తికి ఇప్పటి నవతెలంగాణకు మాత్రమే ఉన్నది. ఎన్నో పత్రికలు వస్తున్నాయి పోతున్నాయి విలువలతో కూడిన దినపత్రికగా ఎన్ని అవంతరాలు వచ్చినా నిలదొక్కొని ప్రజల పక్షాన నిలబడి ముందుకు సాగుతుందన్నారు. కొన్ని పత్రికలు పెట్టుబడులతో ముందుకు సాగుతుండగా నవతెలంగాణ దినపత్రిక మాత్రం ఆ పత్రికలో పనిచేస్తున్న సిబ్బంది పై ఆధారపడి దశాబ్దాల కాలంగా ముందుకు సాగుతుంది. మునుముందు కూడా ఇలానే ఉండాలని ఆశిస్తున్నాను.

అమ్మవారు దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

-బీఆర్ఎస్ పార్టీ మహారాష్ట్ర ఇన్చార్జి కల్వకుంట్ల వంశీధర్ రావు



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

అమ్మవారు దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ మహారాష్ట్ర ఇన్చార్జి కల్వకుర్ల వంశీధర్ రావు అన్నారు. శనివారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శ్రీ కనకదుర్గ మాత విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గామాతను దర్శించుకోవడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. అమ్మవారి దయ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. ఆయనతోపాటు మున్నూరు కాపు సంఘం సభ్యులు, తదితరులు ఉన్నారు

నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు



నవతెలంగాణ-దుబ్బాక

మున్సిపల్ పరిధిలోని ధర్మాజీపేట 9వ వార్డులో గత కొంతకాలంగా ఉన్న నీటి ఎద్దడి సమస్యను పరిష్కరించామని వార్డు కౌన్సిలర్ బత్తుల స్వామి తెలిపారు. శనివారం తన సొంత ఖర్చులతో బోరును మరమ్మత్తు చేయించానన్నారు. వార్డులో నెలకొన్న సమస్యల్ని తక్షణమే పరిష్కరించేలా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం వార్డులో పండ్లు, పూల మొక్కలను పంపిణీ చేశారు. ఆయన వెంట వార్డు ఆఫీసర్, ఆర్పీ,అంగన్వాడీ టీచర్లు, ఆశాలు, పలువురున్నారు.

నిజాయితీకి మారుపేరు 'నవతెలంగాణ'

- బీఆర్ఎస్ మండల బీసీ సెల్ అధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్



నవతెలంగాణ-మర్కుక్

సమాజంలో నిజాలను నిర్భయంగా రాస్తూ నిజాయితీకి మారుపేరుగా నిలిచినది నవతెలంగాణ దినపత్రిక. ఈ పత్రిక కార్మిక, కర్షకుల పక్షాన నిలిచి నిష్పక్షపాతంగా వార్తలను ప్రచురిస్తున్నారు. ప్రభుత్వ తప్పులను, అధికారుల అవినీతిని వెలికి తీస్తూ ప్రజల పక్షాన నిలిచి కష్ట జీవులు సమస్యలను అక్షర రూపంలో తెలియజేస్తున్న నవతెలంగాణ పత్రికకు,పాత్రికేయులకు, సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు.

పద్మశాలి యువజన సంఘం గ్రామశాఖ అధ్యక్షునిగా నరేష్

నవతెలంగాణ-కోహెడ



మండలంలోని బస్వాపూర్ గ్రామంలో శనివారం పద్మశాలీ యువజన సంఘం గ్రామశాఖ అధ్యక్షునిగా వేముల నరేష్ను ఎన్నిక య్యారు. అలాగే ఉపాధ్యక్షునిగా గాదాసు భాస్కర్, కోశాధికారిగా ఈగ శ్రీనివాస్లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ పద్మశాలీ కులస్థుల సమస్యల పరిష్కారానికి పాటుపడతానన్నారు. తన నియామకానికి సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కులసంఘం అధ్యక్షుడు కొక్కుల రమేష్, శ్యామల, సంతోష్, వేముల శ్రీపాల్, బూర మల్లికార్జున్, కొక్కుల మహేందర్, వెల్దండి శంకర్, బాలాజీ, గాదాసు బాబు, రాజు, కొక్కుల భానుచందర్, రమేష్, కొక్కుల శ్రీకాంత్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

మల్లన్నను దర్శించుకున్న అదనపు కలెక్టర్



నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లన్నను సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి శనివారం దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహి ంచి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అధికారులు ఆయనకు స్వామి వారి శేష వస్త్రం ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఆలూరి బాలాజీ, ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, పర్యవేక్షకులు సురేందర్ తదితరులు ఉన్నారు.

మద్దూరు మండలంలో విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండలంలో ఈనెల 11, 12, తేదీలలో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు మండలంలోని అన్ని గ్రామాలలో వ్యవసాయ బావులకు. ఇండ్లలో విద్యుత్ అంతరాయం ఉన్నట్లు మద్దూరు ఏఈ సుధీర్ బాబు శనివారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్త్యాల సబ్ స్టేషన్లో 132 కేవీ మరమ్మత్తులు ఉన్నందున రెండు రోజులపాటు విద్యుత్ అంతరాయం ఉన్నట్లు తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని, సాయంత్రం నుంచి ఉదయం వరకు వ్యవసాయ బావులకు విద్యుత్ సరఫరా ఉంటుందని తెలిపారు. విద్యుత్ అంతరాయానికి రైతులు, ప్రజలు సహకరించాలని కోరారు.

విలువలతో కూడిన పత్రిక 'నవ తెలంగాణ'

- మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య



నవతెలంగాణ-గజ్వేల్

మీడియా రంగంలో విలువలతో కూడిన పత్రికగా నవతెలంగాణ ప్రత్యేక స్థానం ఉన్నది. గత తొమ్మిది ఏళ్లుగా ప్రజా సమస్యలపై స్పందిస్తూ అటు ప్రభుత్వానికి, ఇటు ప్రజలకు వారధిగా పనిచేస్తూ ముందుకు సాగుతుంది. క్షేత్రస్థాయిలో ప్రజా ఆదరణ పొందుతున్న నవతెలంగాణ మరిన్ని శిఖరాలను అందుకోవాలని ఆశిస్తున్నా. గతంలో ప్రజాశక్తిగా ఉన్న దినపత్రిక దినదిన అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర ఆవిర్భవంలో భాగంగా నవ తెలంగాణగా మన ప్రాంతంలో ఆవిర్భవించింది. అన్ని సామాజిక వర్గాలకు చెందిన అంశాలను జోడించి మంచి కథనాలను అందిస్తుంది. భవిష్యత్తులో మరిన్ని శిఖరాలను అధిరోహించి ప్రజల మన్నలు పొందాలని ఆశిస్తున్నాను.

పోటీ పరీక్షలపై ఉచిత అవగాహన సదస్సు

నవతెలంగాణ-గజ్వేల్



రాబోయే కాలంలో పోటీ పరీక్షల్లో పాల్గొనే విద్యార్థిని విద్యార్థులకు ఉచిత అవగాహన సదస్సును గజ్వేల్ పట్టణంలో నిర్వహిస్తున్నట్లు టీవైఆర్ ఫౌండేషన్ చైర్మెన్ తలకొక్కుల రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీ పరీక్షల నిపుణు ప్రముఖ విద్యావేత్త మేధావి, విన్నర్స్ పబ్లికేషన్ అధినేత ప్రసన్న హరికృష్ణ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 11 గంటలకు జరిగే ఈ కార్యక్రమాన్ని వేజ్ నాన్ వెజ్ మార్కెట్ సమీపంలో ఉన్న టీవైఆర్ ఫౌండేషన్ భవన్లో నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. విద్యార్థిని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ప్రతిభ డిగ్రీ కళాశాలకు పీజీ ర్యాంకుల పంట

నవతెలంగాణ-సిద్దిపేట



నిన్న విడుదలైన పీజీ ర్యాంకులలో స్థానిక ప్రతిభ డిగ్రీ కళాశాల విద్యార్థులు అద్భుతమైన ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన ఏ నికిత కంప్యూటర్ సైన్స్ విభాగంలో 9వ ర్యాంకును, వి.శ్రీజ 12 ర్యాంకు, జి .వాసవి రసాయన శాస్త్ర విభాగంలో 13 ర్యాంకు, పి. అజయ్ కంప్యూటర్ సైన్స్ విభాగంలో 39 ర్యాంకు, కీర్తన కంప్యూటర్ సైన్స్ విభాగంలో 63 ర్యాంకు, నీలిమ 88 ర్యాంకు, అంకిత బాటని విభాగంలో 90 ర్యాంకు, జోహా ఫాతిమా 100 ర్యాంకు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ సూర్య ప్రకాష్ తెలిపారు. అంతేకాకుండా 500 లోపల అనేక మంది విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు తెలియజేశారు. తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించడానికి తోడ్పడిన అధ్యాపక బృందానికి పేరుపేరునా అభినందనలు తెలియజేశారు.

సర్వీసు రోడ్లు లేకుండా త్రిబుల్ ఆర్

- గ్రామీణ ప్రజలకు కష్టాలు తప్పవు



నవతెలంగాణ-గజ్వేల్

గ్రామాల సమీపము నుంచి నిర్మాణానికి సిద్ధమైన త్రిబుల్ ఆర్ రోడ్డుకు సర్వీసు రోడ్లు ప్రతిపాదించగా తిరిగి సర్వీసు రోడ్లు రద్దు చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. గతంలో హైదరాబాదు నుంచి సిద్దిపేట వరకు రాజీవ్ రహదారి నిర్మాణం 6 లైన్లకు పైగా చేపట్టగా సర్వీస్ రోడ్లు లేకపోవడంతో అనేక ప్రమాదాలు చోటు చేసుకోన్నాయి. అప్పట్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై వచ్చిన విమర్శలతో ప్రభుత్వాలు దిగివచ్చి హైదరాబాదు నుంచి సిద్దిపేట వరకు రాజీవ్ రహదారి నిర్మాణం చేపట్టి అనంతరం సర్వీస్ రోడ్లను నిర్మాణం చేపట్టారు. గజ్వేల్ నియోజకవర్గం పరిధిలోని ములుగు మండలం వంటిమామిడి, వర్గల్ మండలం గౌరారం, గజ్వేల్ మండలం రిమ్మనగూడ, కొడకండ్ల గ్రామాల్లో సర్వీస్ రోడ్లను నిర్మించారు. దీని ద్వారా ప్రజలు నేరుగా గ్రామాలకు చేరుకోవడమే కాకుండా ప్రధాన రోడ్డు గుండా ఉన్న ఇండ్లకు కూడా వెళుతున్నారు. అంతేకాకుండా హైదరాబాద్ వయా నిజాంబాద్ వెళ్లే మరో ప్రధాన రహదారి విస్తరణలో భాగంగా గజ్వేల్ నియోజకవర్గంలోని తూప్రాన్, మనోహరాబాద్, కళ్ళకల్, గ్రామాల మీదుగా నిర్మించిన రహదారి పొడవునా చాలా చోట్ల సర్వీస్ రోడ్లను ఏర్పాటు చేశారు. త్రిబుల్ ఆర్ రోడ్ నిర్మాణం పై ప్రభుత్వం గ్రామీణ ప్రజల నుంచి విమర్శలు ఎదుర్కొనే అవకాశం ఉంది.

సర్వీస్ రోడ్లను ఎన్హెచ్ఏఐ ఈసీ తిరస్కరించింది.

త్రిబుల్ ఆర్ జాతీయ ఎక్స్ప్రెస్ వే అయినందున ఐఆర్సీ నియమాలు పరిధిలోకి ఉన్నందున సర్వీస్ రోడ్లకు అవకాశం లేదని సంబంధిత అధికారులు చెపుతున్నారు. ఎక్స్ప్రెస్ వే పైకి పక్క నుంచి వాహనాలు వస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని దీని తిరస్కరించినట్లు తెలుస్తుంది. రీజనల్ రింగ్ రోడ్డునుసర్వీస్ రోడ్డు లేకుండా నిర్మించబోతున్నారు. తద్వారా పూర్తిగా యాక్సెల్ కంట్రోల్ పద్ధతిలో పక్క నుంచి ఇతర వాహనాలు ఈ ఎక్స్ప్రెస్ వే పైకి రాకుండా నిరోధించనున్నారు. దీంతో ఉత్తర, దక్షిణ భాగాలు కలిపి మొత్తం 352 కిలోమీటర్లు నీటితో రూపుదిద్దుకున్న ఈ రోడ్డుపై ప్రయాణించి వానాలు ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్మాణం చేయనున్నారు. జాతీయ, రాష్ట్ర రహదాలకు క్రాస్ చేసే చోట నిర్మించే ఇంటర్ చేంజ్ కూడలిలోని నుంచి ఇతర వాహనాలు త్రిబుల్ ఆర్కు మీదుగా చేరుకోవాల్సి ఉంటుంది. ద్విచక్ర వాహనాలు, ఆటో రిక్షాలు నెమ్మదిగా కదిలే భారీ వాహనాలకు దీని మీదికి అనుమతి ఉండదు. ఇదిలా ఉండగా గతంలోహైదరాబాద్ నగరానికి మణిహారంగా మారినూరు అవుటర్ రింగ్ రోడ్డు మాదిరిగానే త్రిబుల్ ఆర్కు కూడా తొలత సర్వీస్ రోడ్లను ప్రతిపాదించారు. అయితే ఎన్ హెచ్ఏఐ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఈ ప్రతిపాదనలను తిరస్కరించింది. జాతీయ రహదారులకు స్థానిక పరిస్థితులు ఆధారంగా సర్వీస్ రోడ్లను నిర్మిస్తున్నారు. కొన్నిచోట్ల సర్వీస్ రోడ్లను నిర్మించకుండా ఉంటే స్థానికులు అందోళనకు దిగుతున్న సంగతి తెలిసిందే. గతంలో గజ్వేల్ ప్రాంతంలో ఇదే పరిస్థితి నెలకొనడంతోనే గజ్వేల్ నియోజకవర్గంలోని పలు గ్రామాల వద్ద సర్వీస్ రోడ్లను ఏర్పాటు చేశారు. అయితే కేంద్ర ప్రభుత్వం నియామాల్ని రూపొందించింది. పోటీ యాక్సెస్ కంట్రోల్ పద్ధతులను నిర్మిస్తున్నందున అది దాదాపు 25 అడుగుల ఎత్తు ఉంటుంది. ఇరువైపులా భారీ కేడింగ్ ఉంటుంది. ఇరువైపులా నుంచి పశువులు గాని, జంతువులు గాని, దాని మీదికి రాలేవు. సర్వీస్ రోడ్ ఉంటే వాటి మీదుగా అవి ఎక్స్ప్రెస్ వే పైకి వచ్చి ప్రమాదాలకు కారణమయ్యే పరిస్థితి ఉంటుంది. దీని దృష్టిలో పెట్టుకొని సర్వీస్ రోడ్ల ప్రతిపాదనను విరమించుకున్నారు.

గజ్వేల్ నియోజకవర్గంలో త్రిబుల్ ఆర్ కొరకు భూసేకరణ

త్రిబుల్ ఆర్ ఉమ్మడి మెదక్ జిల్లాలో గజ్వేల్ నియోజకవర్గంలో గజ్వేల్, జగదేపూర్, మర్కుకు మండలాల నర్సాపూర్ నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి రోడ్డు కోసం భూములు సేకరిస్తున్నారు. గ్రామాల నుంచి భూములు పోతున్నందున రోడ్డు విస్తరణ జరిగే అవకాశం ఉంది. సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయకపోతే గ్రామాలకు రాకపోకలకు ఇబ్బంది కలిగే అవకాశం ఉందని స్థానికులు అప్పుడే చర్చ ప్రారంభించారు. ఊరికి దూరంగా నిర్మిస్తున్నామని చెప్తున్నప్పటికీ గ్రామాలకు కిలోమీటర్లు ఈ రహదారి నిర్మాణానికి కావలసిన భూసేకరణ జరుగుతుంది. రోడ్డు భవనాల హైవే అధికారులు మాత్రం గ్రీన్ ఫీల్డ్ రహదారి అయినందున సర్వీస్ రోడ్ల నిర్మాణం సాధ్యం కాదని చెప్తున్నారు.

రైతు సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

- బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-అక్కన్నపేట

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం అక్కన్నపేట మండలంలోని మల్లంపల్లి రైతు వేదికలో కాంగ్రెస్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో రైతులు అభివృద్ధి చెందాలన్నారు. రెగ్యులర్ పంటలు కాకుండా, మార్కెట్ వ్యాల్యూ ఉండే పంటలను వేసుకోవాలని తెలియజేశారు. ముఖ్యంగా రైతులు పశుసంపదపై దృష్టి పెట్టాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం తీవ్రంగా అప్పుల పాలు అయిందని, ఉన్న నిధులను దోచుకు తిన్నారని అన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ పథకాలను తప్పనిసరిగా నడిపించాలని కోరారు. మహిళలు అభివృద్ధి చెందితే కుటుంబం అభివృద్ధి చెందుతుందని, దీనివల్ల గ్రామాలు కూడా అభివృద్ధి చెందుతాయని అన్నారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో ముచ్చటించారు. మల్లంపల్లి గ్రామంలోని కరెంటు సమస్యను క్లియర్ చేయాలని ఏఈకి సూచించారు. అంతేకాకుండా గ్రామానికి మహిళా సంఘాలకు సంబంధించిన భవనాన్ని మంజూరు చేయిస్తానని తెలిపారు. బ్రిడ్జ్ కూడా శాంక్షన్ చేయించి త్వరగా నిర్మించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే ప్రభుత్వం అందించే సబ్సిడీలను తప్పనిసరిగా ప్రజల వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య, సొసైటీ చైర్మెన్ బొలిశెట్టి శివయ్య, మల్లంపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కొలిపాక సంపత్, మోత్కులపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు గొర్ల సారయ్య, ఉపాధ్యక్షులు వేముల చంద్రయ్య, యూత్ అధ్యక్షులు సూదుల సతీష్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు వేముల శ్రీనివాస్, రమేష్, మాజీ సర్పంచ్ తిరుపతి గౌడ్, సీనియర్ నాయకులు బబ్బూరి యాదయ్య, రాంబాబు నాయక్, కోమటి లింగమూర్తి, చౌటపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పులికాశి రమేష్, యూత్ నాయకులు త్రిమూర్తి, దాము, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షపాతి 'నవతెలంగాణ'

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పత్తి నర్సింలు యాదవ్



నవ తెలంగాణ - మర్కుక్

నిజాలను నిర్భయంగా రాస్తూ తెలంగాణ సమాజానికి సరైన దశ దిశను చూపెడుతు నటువంటి పత్రిక. అనేక సమకాలీన అంశాలను తనదైన శైలిలో వివరిస్తూ, తెలంగాణ సమాజాన్ని చేస్తున్నటువంటి పత్రిక. జాతీయ, అంతర్జాతీయ అంశాల పట్ల సరైన దృక్పధాన్ని ఎంచుకో వడంలో కీలక భూమిక పోషిస్తున్నటువంటి నవతెలంగాణ పత్రిక 9 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా అభినందనలు. సమాజాన్ని జాగృతం చేయడంలో నవతెలంగాణ ఎంచుకున్న మార్గం చాలా గొప్పది. అనేక సమస్య లను ప్రతి పౌరునికి అర్థమయ్యే విధంగా ఆయా సమస్యల పట్ల సరైన వైఖరి పౌరులు ఏర్పరచుకునేందుకు నవతెలంగాణ పత్రిక చేస్తున్న కృషి అభినందనీయం. అనేక సమస్యలలో ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వ నిరంకుష వైఖరిని ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నటువంటి నవతెలంగాణ ఇంకా ఎన్నో వార్షికోత్సవాలు జరుపుకోవా లని, ప్రజా పక్షాన కొనసాగాలని కోరుకుంటూ మరొకసారి అభినందనలు. నవతెలంగాణ విలేకరులకు, సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు.

మాల మృత వీరులకు నివాళులు

- పీవీ రావు స్ఫూర్తితో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక ఉద్యమం చేద్దాం
- ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సిద్దిపేట జిల్లా కన్వీనర్ మద్దెల నర్సింలు



నవతెలంగాణ-మిరుదొడ్డి

పీవీ రావు స్ఫూర్తితో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా ఉద్యమం చేద్దామని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సిద్దిపేట జిల్లా కన్వీనర్ మధ్యలో నర్సింలు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1994 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అప్పటి చంద్రబాబు ప్రభుత్వంలో అసెంబ్లీ తీర్మానంతో ఏకపక్ష నిర్ణయంతో భారత రాజ్యాంగానికి విరుద్ధంగా ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ చేసి నాలుగేళ్ల పాటు దళితులను విడదీసి పాలించిందన్నారు. రాజ్యాంగానికి విరుద్ధమని అప్పటి చంద్రబాబు ప్రభుత్వం పై స్వర్గీయ పీవీ రావు భారత ఉన్నత న్యాయస్థానం అయినటువంటి సుప్రీంకోర్టుకు వెళ్ళారు. తన ఉద్యోగాన్ని సైతం పక్కనపెట్టి, మాల మహానాడు స్థాపించి నిస్వార్థ ఉద్యమాలతో ముందుకు సాగుతూ 11 ఆగష్టు 1997 లో వర్గీకరణకు వ్యతిరేక అసెంబ్లీ ముట్టడికి పీవీ రావు పిలుపుతో అసెంబ్లీని ముట్టడించారన్నారు. అప్పటి ప్రభుత్వం మాలల పరాక్రమం ముందు ఓడిపోయిందనీ అన్నారు. అది జీర్ణించుకోలేని ప్రభుత్వం గుర్రాలతో, ఏనుగులతో పోలీసుల లాఠీలతో మాలలపై విరుచుకుపడ్డారని తెలిపారు. అన్నిటిని ఎదిరించి ముందుకు దూసుకుపోతున్న మాలలపై దొంగ చాటున బుల్లెట్ల వర్షం కురిపించింది. ఈ ఘర్షణలో మాల ఉద్యమ వీరులు పానంగి శేషయ్య, గోపతాటి నారాయణ ప్రాణాలను కోల్పోయారని తెలిపారు. నిస్వార్థపు మాల మృత వీరులకు మనస్ఫూర్తిగా శ్రద్ధాంజలి ఘటిస్తూ, వారికి మనము ఇచ్చే నిజమైన నివాళులు ఈ వర్గీకరణ అనే విపత్తును చిత్తు చేయాలన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ వారసులం అని చెప్పుకో బడుతున్న మాల ఉద్యోగులరా, మేధావులు, కవులు కళాకారులరా, విద్యార్థులు ఉద్యమకారులరా, ప్రజాస్వామ్య వాదులారా, ఓన మాల రైతు బిడ్డలారా, ఇకనైనా మీ మౌనం వీడకుంటే రాబోయే రోజుల్లో జాతికి భారత రాజ్యాంగానికి అన్యాయం జరిగే ప్రమాదం ఉందని, జాతి కనుమరుగయ్యే ప్రమాదం ఉందని అన్నారు. 1997, నాటి ఉద్యమ స్ఫూర్తితో ఈ అగ్రవర్ణ మనువాద కేంద్ర, రాష్ట్ర, నిరంకుశ ప్రభుత్వాలకు దళిత ఐక్యత ఉద్యమాలతో బుద్ధి చెబుదామన్నారు.

గొర్రెల పైకి దూసుకెళ్లిన కంటైనర్

- 15 గొర్రెలు అక్కడికక్కడ మృతి



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

గజ్వేల్ మండలం కొడకండ్ల రాజీవ్ రహదారిపై మేతకు వెళ్తున్న గొర్లపై దూసుకెళ్లిన కంటైనర్ 15 గోర్లు అక్కడికక్కడే మృతి, 20 గొర్రెలకు తీవ్రగాయాలు. శనివారం గజ్వేల్ మండలం కొడకండ్ల రాజీవ్ రహదారిపై మేతకు వెళ్తున్న గొర్లపై దూసుకెళ్లిన కంటైనర్ సుమారు రూ.4 లక్షల నష్టం జరిగినట్లు తెలిపిన గొర్రెల యజమాని. కొడగండ్ల గ్రామానికి చెందిన కోరే మల్లయ్య, బీడ భూమయ్యకు చెందిన గొర్రెలు మేత కోసం రాజీవ్ రహదారిని క్రాస్ చేస్తూ వెళ్తున్నారు. అదే సమయంలో నాగపూర్ నుంచి హైదరాబాద్కు సిమెంట్ లోడుతో వెళ్తున్న కంటైనర్ అదుపుతప్పి గొర్రెల పైకి దూసుకెళ్లింది. దీంతో 15 గొర్రెలు అక్కడికక్కడే మృతిచెందగా, 20 గోర్లు తీవ్ర గాయాలయ్యాయి. అవి కూడా బతుకుతాయని నమ్మకం లేదని అన్నారు. మొత్తంగా సుమారుగా రూ.3 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు గొర్రెల యజమాని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటన స్థలానికి కుకునూరు పల్లి పోలీస్ ఎస్ఐ బి.శ్రీనివాస్ సిబ్బంది చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బాధిత కుటుంబాలకు సాయం అందజేత











నవతెలంగాణ-కోహెడ

మండలంలోని శనిగరం గ్రామానికి చెందిన కడవ లింగవ్వ ఇటీవల మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను యాదవ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం పరామర్శించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఆమె కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల అధ్యక్షుడు పలుమారు సంతోష్, ఉపాధ్యక్షుడు అమ్ముల ఉపేదందర్, కార్యదర్శి తాడిచెట్టు దయానంద్, సభ్యులు తాడిచెట్టు రాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జగదేవ్పూర్

జగదేవ్పూర్ మండలం పరిధిలోని ధర్మారం కాంగ్రెస్ తాజా మాజీ వార్డు సభ్యుడు గ్యారా రతన్ తల్లి పోచమ్మ అనారోగ్యం కారణంగా మరణించింది విషయం తెలుసుకున్న టీపీసీసీ అధికార ప్రతినిధి భండారు శ్రీకాంత్ రావు శనివారం మృతురాలి కుటుంబాన్నీ పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు. పరామర్శించిన వారిలో టీపీసీసీ ప్రచార కార్యదర్శి నాయిని యాదగిరి, తీగుల్ తాజా మాజీ సర్పంచ్ కప్పర భానుప్రకాష్ రావు, ములుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు పిట్టల నర్సింలు, జిల్లా కిసాన్ సేల్ నాయకులు సింగం రాజు యాదవ్, జిల్లా యువజన కాంగ్రెస్ అభ్యర్థి చెట్టిపల్లి అనిల్ రెడ్డి, మండల నాయకులు అన్నెపూ దాసు, యువజన కాంగ్రెస్ నాయకులు కొండల్, భాను తదితరులున్నారు

నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని ఎరవల్లి గ్రామానికి చెందిన చెవిటి సోని అనారోగ్యంతో బాధపడుతున్న శనివారం తెల్లవారుజామున మృతిచెందింది. ఈ విషయమై పీఏసీఎస్ వైస్ చైర్మెన్ కమ్మరి బాలరాజు, మృతురాలు కుటుంబ పరిస్థితులను మాజీ ఎంపీపీ పాండుగౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్లకు తెలపగా తక్షణమే స్పందించి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ధనలక్ష్మి కృష్ణ, బాల్ నర్సయ్య, పరశురాములు, కృష్ణ, శ్రీను, తదితరులున్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

ఇటీవల 20వ వార్డులో అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన కొత్త బాబు కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందించినట్లు కౌన్సిలర్ మహమ్మద్ రియాజుద్దీన్ తెలిపారు. శనివారం అయన మాట్లాడుతూ మృతుని భార్యకు ప్రభుత్వం నుంచి పింఛన్ వచ్చే విధంగా కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో షోయబ్, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట:

బాధిత కుటుంబానికి అండగా ఉంటామని మాజీ వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం కాన్గల్ గ్రామంలో కొద్దిరోజుల క్రితం మృతి చెందిన బత్తుల కిష్టయ్య కుటుంబానికి బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి తన అనుచరులతో 50 కేజీల బియ్యం అందజేశారు. పదవి ఉన్నా లేకున్నా ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాన్గల్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు బొమ్మాడ కరుణాకర్, లింగుపల్లి బాలరాజు, పర్శరాములు, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి వార్షికోత్సవం

నవతెలంగాణ-సిద్దిపేట

వైశ్య భవన్ మేరు శ్రీ చక్ర వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం 41వ వార్షికోత్సవం సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. దాతల సహకారంతో ఉదయం అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చనలు, చండిహోమం, అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అయిత బాలరాజేశం, ప్రధాన కార్యదర్శి పోశెట్టి శ్రీకాంత్, కోశాధికారి గంప కృష్ణమూర్తి, కార్యవర్గం, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి గంప శ్రీనివాస్, వనిత క్లబ్ అధ్యక్షురాలు వాణి, వివిధ పాల్గొన్నారు.

త్వరలోనే పుల్లూరు గ్రామానికి కాళేశ్వర జలాలు

- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

త్వరలోనే పుల్లూరు గ్రామానికి కాళేశ్వరం జలాలు రానున్నాయని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో కనక దుర్గ మాత నూతన ఆలయ విగ్రహ ప్రతిష్టా కకార్యక్రమంలో హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు దుర్గా మాత అమ్మవారు అందరిని చల్లగా చూడాలని ఆకాంక్షించారు. త్వరలోనే పుల్లూరు గ్రామానికి కాళేశ్వరం ద్వారా గోదావరి జలాలు రానున్నాయన్నారు. దుర్గా మాత అమ్మవారి ఆలయంకు రూ.12 లక్షలతో అభివృద్ధి చేసుకున్నామని అదేవిదంగా గ్రానెట్, అవసరమగు సిమెంట్ ను కూడా సహాయం అందించానని చెప్పారు. అమ్మవారి దయ అనుగ్రహం ఎల్లప్పుడూ మన అందరి పై ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ సుడా చైర్మెన్ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ లతా వెంకట్, మాజీ ఉప సర్పంచ్ ప్రసాద్ రెడ్డి, మున్నూరు కాపు సంఘం సభ్యులు, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు వరం సీఎం సహాయనిధి

నవతెలంగాణ-రాయపోల్



అనారోగ్యంతో బాధపడు తున్న నిరుపేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని దౌల్తాబాద్ మండల తాజా మాజీ జెడ్పీటీసీ రణం జ్యోతి శ్రీనివాస్గౌడ్ అన్నారు. శనివారం దౌల్తాబాద్ మండలం చెట్ల నర్సంపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని చెట్ల నర్సంపల్లి గ్రామానికి చెందిన నందిని గౌడ్కు రూ.35 వేల సీఎం సహాయనిధి చెక్కును అందజేశారన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి ఆదేశాల మేరకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేశారన్నారు. బడుగు, బలహీన వర్గాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం ప్రగతి బాటలో నడిచినట్లని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు అనారోగ్యానికి గురైట్క, ప్రాణాలను పోగొట్టుకోవద్దన్న సంకల్పంతో వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆదుకోవడం కోసం సీఎం సహాయనిధి చెక్కులు అందజేశారన్నారు. నియోజ కవర్గంలో ఎవరైనా సరే అనారోగ్యానికి గురైనప్పుడు సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకొని లబ్ది పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వేమ జనార్ధన్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు వేమ సత్యం, నాయకులు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

సీఎంఆర్ఎఫ్ చెక్కులు నిరుపేద కుటుంబాలకు ఎంతో దోహదవడుతాయని పెద్దగుండవెల్లి మాజీ ఎంపీటీసీ పరికి రవి గౌడ్ అన్నారు. శనివారం మెదక్ ఎంపీ రఘునదన్ రావు ఆదేశాల మేరకు పెద్దగుండవెల్లి గ్రామానికి చెందిన హబ్సిపురం లింగయ్య, బలంగారి బాలనర్సు, హబ్సిపురం రాజారం, రంగోల్ల భాస్కర్, చిన్ని ప్రతాప్ రెడ్డి, చిన్ని రాజవ్వలకు రూ.1 లక్ష 36 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎంపీటీసీ పరికి రవి గౌడ్, బీజేపీ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు నిమ్మ సంజీవ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు పంజ రాంచంద్రం, సుబ్బగారి నాగరాజు, బూత్ అధ్యక్షులు గూడ సంతోష్ రెడ్డి, గంట కనకయ్య, చిన్ని రాంరెడ్డి, మల్లుగారి అశోక్, పాపగారి రాజు, కిష్టయ్య, చెంద్రయ్య, తదితరులు ఉన్నారు.



నవతెలంగాణ-మర్కుక్



మండల పరిధిలోని దామరకుంట గ్రామానికి చెందిన ఎండి ఖలీల్కు సీఎం రిలీఫ్ ఫండ్ రూ. 15,500 చెక్కును శనివారం దామకుంట కాంగ్రెస్ పార్టీ గ్రామాధ్యక్షులు పత్తి నర్సింలు యాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రె స్ నాయకులు వనం ఆంజనేయులు, శంకర్, బి.రాజు, తదితరులున్నారు.